నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 06, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు



# మానవ సేవ గొప్పదని చాటిన గొప్ప మహిళా మదర్ థెరిస్సా

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

2లో...



# గృహాల నిర్మాణం వేగవంతం

2 లో..

- జిల్లాకు 8,744 గృహాల మంజూరు
- ఆసక్తి చూపుతున్న లబ్ధిదారులు
- ఇబ్బంది కలగకుండా బిల్లుల చెల్లింపు
- కొనసాగుతున్న అధికారుల పర్యవేక్షణ

ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహాల నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఒక్కొక్క నియోజకవర్గానికి మొదటి విడతగా 3500 ఇందిరమ్మ గృహాలను కేటాయించిన సంగతి తెలిసిందే. ఏళ్ల తరబడి పక్కా గృహాల కోసం ఎంతోమంది అర్హులు ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత దరఖాస్తులను స్వీకరించి ఇందిరమ్మ గృహాలను మంజూరు చేసిన సంగతి తెలిసిందే. గృహాల నిర్మాణానికి ఇసుక కూడా ఉచితంగా సరఫరా చేస్తూ ప్రభుత్వము నిర్ణయించింది. పేదవాడి సొంతింటి కల నెరవేర్చాలని ఉద్దేశంతో ప్రభుత్వము ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది.

# గంగమ్మ ఒడికి.. గణపయ్య

- లంబోదరుడికి ఘనంగా వీడ్కోలు
- జిల్లావ్యాప్తంగా అట్టహాసంగా శోభాయాత్రలు
- ఒకటో నంబర్ విగ్రహం వద్ద మంత్రి కోమటిరెడ్డి పూజలు
- అడుగడుగునా పోలీస్ నిఘా



2 లో..

నల్లగొండ, ప్రభాతవార్త, సెప్టెంబరు 5 :

ఎటుచూసినా చూసినా ఉత్సవ శోభ.. ఎక్కడ విన్నా గణపతి నామస్మరణ.. కోలాటాలు.. డీజే పాటలు.. బ్యాండ్ చప్పుళ్లు.. తీన్మార్ స్టెప్పుల నడుమ లంబోధరుడిని నిమజ్జన శోభాయాత్రలు అట్టహసంగా సాగాయి. నవరాత్రులు ఘనంగా పూజలు అందుకున్న గణనాధులను శుక్రవారం ప్రత్యేకంగా అలంకరించి వాహనాలపై భక్తిశ్రద్ధలతో తరలించి గంగమ్మ ఒడికి చేర్చారు. పట్టణాల్లో శోభాయాత్ర సంబురం అంబరాన్నంటింది. గల్లీగల్లీ జై గణేశ్ మహారాజ్‌కీజై నినాదాలతో హోరెత్తాయి.

## నిమజ్జనం వేళ కాలువలో తండ్రి,కొడుకు గల్లంతు





2వ పేజీలో..





# పరిహారం.. ఏదీ..?

- కాలం కాటేసిన కనికరం చూపని యంత్రాంగం
- అన్నదాతల వెన్ను విరిసిన అకాల వర్షాలు
- ఆరు నెలలుగా అటకెక్కిన పరిహారం
- నివేదికల పంపినీకే పరిమితమైన వ్యవసాయ శాఖ
- పిడుగుపాట్లతో కోల్పోయిన పాడి సంపద
- మృత్యువాత పడ్డ మూగజీవాలు
- రోడ్డున పడ్డ బాధితుల కుటుంబాలు
- బాధితులకు తప్పని ఎదురుచూపులు

**భువనగిరి, ప్రభాతవార్త:** గత కొన్ని ఏళ్లుగా యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ రైతాంగాన్ని అకాల వర్షాలు కుదిపేస్తూనే ఉన్నాయి . నోటికాడి ముద్దను గద్దలు వచ్చి ఎత్తుకపోయినట్లు చేతికి అందోచ్చిన పంటలను ప్రకృతి వైపరీత్యాలు కోలుకొని దెబ్బతీస్తున్నాయి . మార్చి నెలలో కురిసిన అకాల వర్షాలతో యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో రైతుల పంటలను నాశనం చేశాయి. వరి, మొక్కజొన్న, పత్తి, మిరప పంటలు విస్తారంగా దెబ్బతిన్నాయి. వ్యవసాయ రైతాంగానికి అనుబంధంగా ఉండే పాడి సంపదను సైతం వరస పిడుగుపాటు దెబ్బలతో అన్నదాతల చిన్నాభిన్నం చేసింది .తక్షణ సహాయం అందుతుందనే ఆశతో నెలల తరబడి ఎదురు చూస్తూనే ఉన్న వారి గోడు పట్టించుకునే నాధుడే కరువయ్యారు.

నష్టపోయిన పంటలు గణాంకాలు ఇవే..జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు ముంపు ప్రాంతాలను సందర్శించి, గ్రామాల వారీగా నష్టపరిచిన పంటల వివరాలు సేకరించారు. అయితే ఆ నివేదికలు

2వ పేజీలో..

## పరిహారం ఏది?

**(మొదటి పేజీ తరువాయి..)**

పై అధికారులకు పంపించడమే తప్ప, రైతుల చేతిలో పరిహారం చేరలేదు. గత ఆరు నెలలుగా పంట నష్టపరిహారం ప్రభుత్వం నుంచి విడుదల కాకపోవడంతో బాధిత రైతుల నుండి వ్యవసాయ శాఖ సిబ్బందికి ఇబ్బందులు ఎదురవు తున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఏప్రిల్ 3 నుంచి మే 2 మధ్యకాలంలో కురిసిన అకాల వర్షాలతో 11 9 మంది రైతులకు చెందిన 1737 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వానికి నివేదికల రూపకంగా అందించారు. మే 16న పిడుగుపాటుకు యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని అడ్డగూడూరు మండలంలోని డి. రేపాక గ్రామంలో ఒక గొర్రెల కాపరికి చెందిన 13 గొర్రెలు, గుండాల మండలం రామారం గ్రామంలో మలిపెద్ది బక్కారెడ్డి అనే రైతుకు చెందిన రెండు పాడి గేదెలు చనిపోయాయి. ఏప్రిల్ 4న పడిన పిడుగుపాటుకు రాజపేట మండలం పాముకుంట గ్రామపంచాయతీ పరిధిలోని కాశీం గూడెంలో ఎస్.కె మోలానాకు చెందిన పాడి గేదె ,బేగంపేటలో ఉప్పలయ్య అనే రైతు చెందిన పాడి ఆవు లు చనిపోయాయి. ఏప్రిల్ 11న ఆలేరు మండలం మంతపురి గ్రామంలో పిడుగుపాటుకు పాడి గేదే మృతి చెందింది. అదే నెల 18న పడిన పిడుగుపాటుకు రాజపేట మండలం రేణిగుంట గ్రామంలో బండి మల్లయ్య అనే గొర్రెల కాపరికి చెందిన 10 గొర్రెలు, 40 మేకలు చనిపోయి బాధిత కుటుంబం రోడ్డున పడ్డది. అయినా నేటి వరకు బాధిత కుటుంబాలకు నయా పైసా పరిహారం అందిన దాఖలు కనిపించడం లేదు. అప్పుల బారిన రైతులు..బ్యాంకులు, ప్రైవేట్ అప్పులు, విత్తనాలు,ఎరువుల కోసం చేసిన ఖర్చులు అన్నీ వృథా కావడంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. నష్టాన్ని మేము భరించలేం, ప్రభుత్వం ఇచ్చే పరిహారం మాకు శ్వాసనిస్తుం దని భావించాం, కానీ అది కూడా దొరకకపోవడంతో దిక్కుతోచడం లేదని పలువురు రైతులు వాపోతున్నారు. పిడుగుపాటుతో పాడి సంపదను కోల్పోయిన అన్నదాతలు..మార్చి మొదటి వారం నుంచి కురిసిన అకాల వర్షాలతో యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని పాడి రైతులను సైతం పిడుగుపాటు వదలలేదు. రైతు కుటుంబాలకు జీవనోపాధికి పెద్ద దిక్కు అయినా పాడి గేదలు కాడెద్దులు మేకలు గొర్రెలు కళ్ల ఎదుటనే పిడుగుపాటుతో మృత్యువాత పడ్డ సంఘటనలు బక్క చిక్కిన బక్క రైతుల వెన్ను విరిసినట్లయ్యింది. జీవనాధారం కోల్పోయి రోడ్డున పడ్డ రైతు కుటుంబాలకు ఆపన్న హస్తం అందించి బాసటగా నిలవాల్సిన ప్రభుత్వం నుంచి నెలలు గడిచిపోతున్న నయా పైసా పరిహారం అందిన దాఖలాలు కనిపించడం లేదు.వర్షాలతో పాటు పిడుగుపాట్లు మరింత విపత్తునుతెచ్చాయి. ఆవులు, ఎద్దులు, గొర్రెలు, మేకలుమృతి చెందాయి. పాడి సంపద ను కోల్పోవడం రైతులకు మరింత గట్టి దెబ్బ తగిలినట్లు అయింది . పాడి సంపదమకు జీవనాధారమని,అవి పోయాయక తాము మేమెలా బ్రతుకుతామని కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న సంఘటనలు సైతం జిల్లాలో లేకపోలేదు.

## గృహాల నిర్మాణం వేగవంతం

**(మొదటి పేజీ తరువాయి..)**

ఈ గృహాల నిర్మాణం నిరంతర ప్రక్రియగా పేర్కొంది. దశలవారీగా గృహాలను మంజూరు చేస్తూ నిర్మాణం పూర్తిగా వించి ప్రారంభోత్సవము చేయనున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 3న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో ఇందిరమ్మ గృహాలను ప్రారంభించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 2024 మార్చి 11న భద్రాచలంలో ఇందిరమ్మ గృహాల పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తిరిగి అదే జిల్లాలో ఇందిరమ్మ గృహాలను కూడా ప్రారంభించారు. సూర్యాపేట జిల్లాలో ఇందిరమ్మ గృహాల నిర్మాణం వేగవంతంగా సాగుతుంది. జిల్లాకు 8744 గృహాలు మంజూరు కాగా 2167 మార్కింగ్ చేశారు. 1227 గృహాలు బేస్మెంట్ స్థాయిలో ఉన్నాయి. 777 గృహాలు వాల్ స్థాయిలో ఉన్నాయి. 512 గృహాలు స్లాబ్ లెవెల్, 8 గృహాలు పూర్తి చేశారు. పనులు వేగవంతం జరిగేలా జిల్లా స్థాయిలో అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఆగస్టు మాసంలో జిల్లావ్యాప్తంగా 1,034 గృహాలకు భూమి పూజ చేయడం జరిగింది. ఇసుక ఉచితంగా ఇవ్వడము బిల్లులు కూడా ప్రభుత్వము చెల్లిస్తూ ఉండడంతో లబ్ధిదారులు గృహాల నిర్మాణాన్ని వేగవంతం చేశారు. అధికారులు కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వము ఐదు లక్షలతో గృహాల నిర్మాణము పూర్తి చేసుకోవాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. ప్రభుత్వము ఏ నమూనా ప్రకారము గృహాలను నిర్మించుకోవాలో అదే పద్ధతిలో లబ్ధిదారులు నిర్మిస్తున్నారు. అధికారులు గృహాల నిర్మాణము ఏ స్టేజిలో ఉన్నాయో చూసి అందుకు అనుగుణంగా బిల్లులు చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో నాలుగు నియోజకవర్గాలు ఉన్నాయి. కోదాడ, హుజూర్నగర్, సూర్యాపేట, తుంగతుర్తి ఉన్నాయి. ప్రభుత్వము నిర్ణయించిన ప్రకారం నియోజకవర్గానికి 3,500 గృహాలు మంజూరు చేయాలి. కానీ ఇప్పటివరకు జిల్లాకు 8744 గృహాలు మాత్రమే మంజూరయ్యాయి. ప్రభుత్వము ఒక్కొక్క మండలంలో ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి గృహాల నిర్మాణము చేపట్టింది. గృహ నిర్మాణంపై లబ్ధిదారులు అవగాహన పెంచుకున్నారు. బిల్లులు కూడా చెల్లిస్తుండడంతో పనులు వేగవంతం చేశారు. శ్రావణమాసం కావడంతో ఆగస్టు మాసంలో పెద్ద ఎత్తున గృహాల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టారు. పనులు పురోగతిలో ఉన్నాయి. ప్రభుత్వము వెంటనే బిల్లులు చెల్లిస్తున్నందున లబ్ధిదారులంతా యుద్ధ ప్రాతిపదికపై గృహాలను నిర్మించుకోవాలని అధికారులు కోరుతున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉన్నాయి. ఆయా నియోజకవర్గాలలో కూడా పనులు వేగవంతం చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కొన్నిచోట్ల నిర్మాణాలు జరుగుతుండగా మరికొన్ని చోట్ల ప్రారంభోత్సవాలు చేస్తున్నారు. గత ప్రభుత్వం హయాంలో డబల్ బెడ్ రూమ్ గృహాలు నిర్మించినప్పటికీ ఎంతోమంది అర్హులకు అందలేదు. కొన్నిచోట్ల నిర్మాణాలు చేసి ప్రారంభోత్సవాలు చేయలేదు. నిరుపయోగంగా ఉన్నాయి. దశాబ్ద కాలంగా గృహాల కోసం ఎదురుచూస్తున్న పేద ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ గృహాల మంజూరు చేయడంతో నిర్మాణ పనుల్లో నిమగ్నమయ్యారు. ప్రభుత్వం కూడా లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటుంది. మొదట్లో మెటీరియల్ ఇబ్బంది ఉండటం, ఇసుక దొరకకపోవడంతో ఇబ్బందులు పడ్డారు. ఆ తర్వాత ప్రభుత్వం ఇసుక ఉచితంగా అందజేస్తుండటంతో పనులు వేగవంతం అయ్యాయి. సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు 475 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన గ్రామాలలో కూడా పనులు వేగవంతం జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు.

## పందిరి సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చు

### జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎడ్ల సునీల్ కుమార్



టేకుమట్ల సెప్టెంబర్ 05 ప్రభాతవార్త: పందిరి సాగుతో రైతులు తీగజాతి మొక్కల నుండి అధిక దిగుబడిని పొందవచ్చని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎడ్ల సునీల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం టేకుమట్ల మండలంలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన బీస మొగిలి సాగుచేసిన కూరగాయల పందిరిలో బోడ కాకర చేపట్టారని ఈ పందిరి సాగును జిల్లా ఉద్యానవన అధికారి ఎడ్ల అనిల్ కుమార్ ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పందిరి విధానంలో సాగు చేయడం వలన పంటకు ఎండ,వర్షం, గాలి వంటి వాతావరణం మార్పుల ప్రభావం తక్కువగా ఉంటుందని, కీటకాలు, వ్యాధులు, తక్కువ గా రావడం వలన పురుగు మందుల ఖర్చు తగ్గుతుందని, సాధారణ సాగుతో పోలిస్తే 25 నుంచి 30 శాతం అధిక దిగుబడి వస్తుందని, ఈ పందిరి సాగు ద్వారా పండించిన బోడ కాకర నాణ్యతతో ఉండి మార్కెట్లో మంచి ధర లభిస్తుందని ఆయన తెలిపారు. అంతేకాక పందిరి సాగు విధానానికి ప్రభుత్వ ప్రోత్సాహకం లభిస్తుందని, ఉద్యాన శాఖ నుండి సబ్సిడీ, సాంకేతిక సహాయం అందుబాటులో ఉంటుందని ఆయన వివరించారు. ముఖ్యంగా సన్న చిన్న కారు రైతులు పందిరి సాగు కూరగాయల నిర్మాణం చేపడితే ఒక యూనిట్( 20 గుంటల ) కు రూపాయలు 50 వేల వరకు రాయితీ ప్రభుత్వం నుంచి అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఒక రైతు గరిష్టంగా ఐదు యూనిట్ల వరకు ఈ రాయితీ పొందవచ్చని, మరిన్ని వివరాలకు జిల్లా ఉద్యాన శాఖ కార్యాలయానికి వచ్చి సంప్రదించాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎడ్ల సునీల్ కుమార్ కోరారు.

## మానవ సేవ గొప్పదని చాటిన గొప్ప మహిళా మదర్ థెరిస్సా

నల్లగొండ, ప్రభాతవార్త, సెప్టెంబరు 5 : మానవ సేవ కన్నా మిన్న ఏది లేదని చాటిన మహోన్నత మహిళా మదర్ థెరిస్సా అని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మదర్ థెరిస్సా వర్ధంతి సందర్భంగా శుక్రవారం మంత్రి క్యాంపు కార్యాలయం ఇందిరా భవన్ లో మదర్ థెరిస్సా చిత్ర పటానికి మంత్రి పుష్పాంజలి ఘటించారు. ఆమె స్థాపించిన మిషనరీస్ ఆఫ్ ఛారిటీ సంస్థ ద్వారా ప్రపంచవ్యాప్తంగా పేదలకు, నిస్సహాయులకు సేవలు అందించారని కొనియాడారు. ఆమె సేవలకు గాను 1979లో నోబెల్ శాంతి బహుమతి, 1980లో భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న అందుకున్నారని తెలిపారు. ఆమె మానవతా సేవలకు గుర్తుగా సెప్టెంబర్ 5న అంతర్జాతీయ దాతృత్వ (ఛారిటీ) దినోత్సవంగా పాటిస్తామని గుర్తు చేశారు. మంత్రి వెంట నివాళులు అర్పించిన వారిలో నల్గొండ ఎంపీ రఘు వీర్ రెడ్డి,ఎమ్మెల్సీ శంకర్ నాయక్ నాయకులు, అధికారులు ఉన్నారు.

## గంగమ్మ ఒడికి.. గణపయ్యలు..!

**(మొదటి పేజీ తరువాయి..)**

నల్లగొండ పట్టణంలోని పాతబస్తీ హనుమాన్‌నగర్‌లో ఏర్పాటుచేసిన ఒకటో నెంబర్ గణపయ్య విగ్రహం వద్ద రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేసి శోభాయాత్రను ప్రారంభించారు. మంత్రితోపాటు కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్‌చంద్రపవార్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కర్నాటి యాదగిరి, మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి పూజల్లో పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలో శోభాయాత్రలు ఉదయం ప్రారంభం కాగా, సాయంత్రానికి ఒక్కొక్క విగ్రహం క్లాక్‌టవర్ సెంటర్‌కు చేరువడంతో అక్కడంతా ఉత్సవ వాతావరణం నెలకొంది. గణనాథులను చూసేందుకు తరలివచ్చిన భక్తులతో పరిసరాలన్నీ కిక్కిరిసిపోయాయి. నల్లగొండ పట్టణం పరిధిలోని బతుకమ్మ చెరువులో కొన్ని విగ్రహాలను కార్యాలయం 14వ అమ్మాయిలు వద్ద మరికొన్ని విగ్రహాలను నిమజ్జనం చేశారు. శోభయాత్ర సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఏఎస్పీ రమేష్, డీఎస్పీ శివరాం రెడ్డి తో కలిసి స్వయంగా బందోబస్తు పర్యవేక్షించారు.

# ప్రతి గురువారం మధ్యాహ్నం ప్రజలకు అందుబాటులో జిల్లా కలెక్టర్

### సమస్యల పరిష్కారమే ప్రత్యేక ప్రణాళికలు

భువనగిరి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:



ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ నూతన ఒరవడికకు శ్రీకారం చుట్టారు. కలెక్టరేట్ కార్యాలయంలో తన చాంబర్ లో ప్రతి గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు అందుబాటులో ఉండి వివిధ సమస్యల పరిష్కార నిమిత్తం కలెక్టరేట్ కు వచ్చే ప్రజల నుంచి ఆర్జీలు స్వీకరించనున్నారు . ప్రజలు నేరుగా కలెక్టర్‌ను కలిసి సమస్యను విన్నవించుకునేలా కార్యాచరణ రూపొందించారు.భూమి వివాదాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు, ఉపాధి హామీ వేతనాలు, డబుల్ బెడ్‌రూమ్ గృహాలు, సంక్షేమ పథకాలు వంటి వ్యక్తిగత, కుటుంబ , గ్రామీణ సమస్యలపై కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నారు

# సాగర్ లో ఘనంగా లక్ష్మీ కళ్యాణం

*నాగార్జునసాగర్,. ప్రభాతవార్త సెప్టెంబర్ 5 :*



నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ లో హిల్ కాలనీ లోని రమా సహిత సత్య నారాయణ స్వామి దేవాలయంలో శుక్రవారం నాడు లక్ష్మీ కళ్యాణాన్ని ఆలయ ప్రధాన అర్చకులు రాధాకృష్ణ మాచార్యులు ఆధ్వర్యం లో ఘనంగా నిర్వ హించారు. సత్యనారాయణ స్వామి దేవాలయంలో ఈనెల రెండవ తేదీ నుండి నిర్వహిస్తున్న పవిత్రోత్స వాలలో భాగంగా శుక్రవారం పూర్ణాహుతి నిర్వహించిన అనంతరం లక్ష్మీ కళ్యాణాన్ని వైభవముగా నిర్వ హించారు. నాలుగు రోజులుగా నిర్వహించిన పలు పూజా కార్యక్రమాలలో అధిక సంఖ్యలో భక్తులు హాజరై విజయవంతం చేశారు. ఉత్స వాలను ఘనంగా నిర్వహించినందుకు ఆలయ ప్రధాన అర్చకులు రాధాకృష్ణ మాచార్యులు, రామానుజాచార్యులు, మురళీ కృష్ణమా చార్యులు, శ్రీనివాస నరసింహ, వెంకటాచార్యులు, దేవాలయ అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ కిషోర్, కృష్ణ, వెంకట సీతారాములు, కరుణాకర్, రవి, రత్న కుమారిలను భక్తులు ఘనంగా సన్మానించారు.

# కత్తి రాంరెడ్డి రెడ్డి భౌతికకాయానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే భగత్

పెద్దవూర సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



పిఏసిఎస్ చైర్మన్ గుంటుక వెంకట్ రెడ్డి మామ కత్తి రాంరెడ్డి నాయనవాని కుంట గ్రామంలో శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందడంతో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ రాంరెడ్డి భౌతిక కాయం పై పూలమాల వేసి నివాళులర్పించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జటావత్రాభినాయక్ మాజీ ఎంపీపీ చందు సుందర్ రెడ్డి మండే సైదులు యాదవ్ రెడ్డి బాలరాజు యాదవ్ పగడాల వెంకటరెడ్డి కనకా రెడ్డి తదితరులు ఉన్నారు.

# మైలు వద్ద ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం..

జిల్లా నలు మూలల నుంచి భారీగా విగ్రహాల రాక

**హాలియా, ప్రభాతవార్త సెప్టెంబర్ 5** హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 14వ మైలు (అలీ నగర్) సాగర్ ఎడమకాల్వ వద్ద శుక్రవారం గణేష్ నిమజ్జనాన్ని ఘనంగా నిర్వ హించారు. నల్గొండ జిల్లా కేంద్రంతో పాటు నలుమూలల నుంచి తీసుకు వచ్చిన వందలాది భారీ విగ్రహాలను అధికారులు క్రేన్ ల సహాయంతో ఎడమకాల్వలో నిమజ్జనం చేశారు.



పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులకు నిమజ్జనం సందర్భంగా వాహనాల ట్రాఫిక్ నియంత్రణతో పాటు భద్రతా చర్యలను చేపట్టారు. రాత్రి వేళ లో ఎడమకాల్వ వద్ద లైటింగ్ ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు. హాలియా మున్సిపల్ కమీషనర్ రామదుర్గారెడ్డి, హాలియా సీఐ దేవిరెడ్డి సతీష్ రెడ్డి, ఎస్ఐ లు బండి సాయి ప్రశాంత్, సురేష్, సిబ్బంది బందోబస్తు పర్యవేక్షి ంచారు.



# దేవరకొండలో అన్నదాతకు యూరియా కష్టాలు

పంట ఎదుగుదల ఆగిందని బాధలో రైతన్నల ఆవేదన



**దేవరకొండ, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:** సకాలంలో యూరియా అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలో యూరియా కొరత రైతులకు శాపంగా మారింది. సొసైటీ వద్ద అన్నదాతలు పడి గాపులు కాయాల్సి వస్తున్నది. క్యూలో నిల్చున్నా యూరియా దొరుకుతుందన్న గ్యారంటీ ఉండడం లేదు. దేవరకొండ సొసైటీ వద్ద టోకెన్లు, యూరియా ఇస్తున్నారని తెలియగానే ప్రతిరోజు ఉదయం మొదలుకొని సాయంత్రం వరకు రైతులు బారులు తీరుతున్నారు. సొసైటీ కి ఒక్కరోజు తప్పి మరో రోజు ఒక్క లారీ లోడుతో 440 బస్తాలు వస్తున్నాయి. ఒక్కో రైతుకు ఒకటి లేదా రెండు బస్తాల చొప్పున అందజేస్తున్నారు. కొంతమంది రైతులకు యూరియా అందకపోవడంతో ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ నిరాశతో వెను తిరుగుతున్నారు. ఇచ్చిన యూరియా సరిపోక తీసుకున్న రైతులు బాధపడుతున్నారు. ఆధార్ కార్డు, భూమికి సంబంధించిన ఆర్ ఓ ఆర్, పహానిలు, రైతుల వద్ద తీసుకొని కొంతమంది రైతులకు టోకెన్లు ఇస్తున్నారు, మరికొంతమంది రైతులకు టోకెన్లు ఇవ్వకుండా రేపు రండి ఎల్లుండి రండి అంటూ రైతులను ప్రతిరోజు నిత్యం తిప్పుతున్నారే తప్ప సరైన సమాధానం ఇవ్వకుండా పంపుతున్నారు. కొంతమంది రైతులు ముఖ్యమైన పనులను వదులుకొని సొసైటీ వద్ద ఆకలిని చంపుకొని దేవుడా నాకు యూరియా బస్తాలు దొరకాలి ఎలాగైనా ఈరోజు పొలంలో చల్లాలి ఇప్పటికే యూరియా చల్లే సమయం దాటిందని వరి, పత్తి పంటల ఎదుగుదల ఆగిందని బాధలో నలిగిపోవడం బాధాకరమైన విషయం. పంట నాశనం అవుతుందనిఎక్కడైనా యూరియా దొరికితే బాగుంటది బస్తాకు 500 ఇచ్చినా తీసుకుంటానని రైతు వెతకడం కొంతమందికి కన్నీరు ఆగడం లేదు. ఇలాంటి బాధలో ఉన్న కొంతమంది రైతులు చివరికి యూరియా దొరకక బాధతో వెను తిరగడం వారి పొలం దగ్గర వరి పంటను చూసుకుంటూ బాధపడడం చర్చనీయాంశంగా మారింది. సొసైటీ వద్ద సమయానికి యూరియా వలన కొంతమంది రైతులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా దేవుడా రేపు కానీ ఎల్లుండి కానీ నాకు యూరియా దొరకాలి నువ్వే దిక్కు అంటూ బాధను దిగ మింగుతున్న రోజులు ఇవి చూడాలి ఈ సంవత్సరం వరి పంట దిగుబడి ఉంటదా లేదా నష్టం జరుగుతదా వేచి చూడాలి , ఇప్పటికే అప్పులు తెచ్చి పంటను సాగు చేసుకుంటున్న రైతులకు ఎరువుల కొరత వేధించడంతో అయోమయంలో ఉన్నారు.

# సమాజానికి గురువులే మార్గదర్శకులు

ది ఆర్ట్ ఆఫ్ లీవింగ్ టీచర్ పల్లపు బుద్ధుడు



**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త :** సమాజానికి గురువులే మార్గదర్శకులు అని ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ పల్లపు బుద్ధుడు పేర్కొన్నారు. భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సంద ర్భంగా ఉపాధ్యాయ దినోత్స వాన్ని పురస్కరించుకుని శుక్రవారం చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని ప్రభుత్వ బాలుర వసతి గృహంలో గురుపూజోత్స వం ఘనంగా నిర్వహించారు. అనంతరం భారతీయ ఆధ్యాత్మిక గురువు రవిశంకర్ గురూజీ చిత్రపటానికి పూజలు చేసి, విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాటాడుతూ విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని, గురువుల ఆశీర్వచనమే భవిష్యత్తుకు మార్గదర్శకం అవుతుందని పేర్కొన్నారు. బుద్ధుడిని శాలువాలతో ఘనంగా సన్మానించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ ప్రసాద్, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, యాదవ సంఘం అధ్యక్షులు బొడ్డు శ్రీను యాదవ్, మాజీ వార్డు సభ్యులు ఎలిమినేటి హరిప్రసాద్ రెడ్డి, పాకాల దినేష్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వాలంటీర్లు బోయ స్వామి, మేడబోయిన శ్రీను యాదవ్, పల్లపు శివ, భరత్, నరేష్, మల్లేష్, సైదులు, లింగయ్యతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# డిజె సౌండ్ బాక్స్ సీజ్ నిర్వాహకులపై కేసు నమోదు

నిడమనూరు ప్రభాతవార్త సెప్టెంబర్5



అక్రమంగా డీజే పెట్టిన నిర్వాహకులపై నిడమనూరు పోలీసులు శుక్రవారం నమోదు చేశారు. ఎస్సై ఉప్పు సురేష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బంకాపురం గ్రామంలో గురువారం రాత్రి ప్రభుత్వ ఉత్తర్వులు పోలీసు సూచనలను ఉల్లంఘించిన డిజె సౌండ్స్ లు బాక్సులు పెట్టి ప్రజలకు ఇబ్బంది కలిగించిన నిర్వాహకులు సతీష్, రవికుమార్, అఖిల్ రెడ్డిల పై కేసు నమోదు చేశారు. సౌండ్ బాక్స్ ల వాహనమును సీజ్ చేశారు. నిడమనూరు మండలం పరిధిలో ఎవరైనా ప్రభుత్వ ఉత్తర్వులు, పోలీసుల సూచనలు ఉల్లంఘించి డిజె సౌండ్ బాక్స్ లు పెట్టి ప్రజలను ఇబ్బంది కలిగించినట్లయితే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై సురేష్ తెలిపారు.

# అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు

*హుజూర్‌నగర్ క్రైమ్,సెప్టెంబర్ 05,ప్రభాతవార్త :*



అనుమతులు లేకుండా అక్రమంగా ఎవరైనా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని సిఐ చరమందరాజు అన్నారు. శుక్రవారం మండలంలోని వేపల సింగారం లో ఇసుక డంప్ చేస్తుండగా విశ్వసనీయమైన సమా చారం అందటంతో తన సిబ్బంది తో వెళ్ళి తనిఖీ చేసినట్లుగా చెప్పారు. ఇసుక రవాణాకు సంబందించిన సరైన అనుమతి పత్రాలు లేకపోవడంతో లారీ ని సీజ్ చేసి పోలీస్‌స్టేషన్ కు తరలించి లారీ డ్రైవర్,ఓనర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆనుమతి లేకుండా ఇసుక రవాణా చేసినా, డంపింగ్ చేసినా కఠినచర్యలు తీసుకోనున్నట్లు సిఐ చరమందరాజు హెచ్చరించారు.

# వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

*హుజూర్‌నగర్ క్రైమ్,సెప్టెంబర్ 05, ప్రభాతవార్త :*

హుజూర్‌నగర్ పట్టణంలో ని ఓ ఇంటిలో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు సమా చారం రావడంతో హుజూర్‌నగర్ సీఐ జి.చరమందరాజు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని ని చైతన్య కాలనీ లో ఓ ఇంట్లో వ్యభిచారగృహము నడుపుతున్నారని శుక్ర వారం తెల్లవారుజామున విశ్వసనీయమైన సమాచారం అందటంతో సిఐ తన సిబ్బంది తో వెళ్ళి దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో ముగ్గురు మహిళలు,ముగ్గురు విటులు షైక్ నజీర్,చింతకాయల వెంకటేశ్వర్లు,గడదాసు శ్రీహరి లు వ్యభిచారం చేస్తుండగా అరెస్టు చేశారు.వారి నుండి రెండు ఆటోలు,మూడు సెల్ ఫోన్లు ,మూడు కండోమ్ ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని విటులపై కేసు నమోదుచేసి కోర్టులో హాజరుపరచినట్లు తెలిపారు.సర్కిల్ పరిధిలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాల కు పాల్పడినట్లుతే చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు సిఐ చరమందరాజు హెచ్చరించారు.

# పేకాట ఆడుతున్న ఇంటిపై రైడ్ : ఐదుగురు అరెస్టు

**హుజూర్‌నగర్ క్రైమ్,సెప్టెంబర్ 05,ప్రభాతవార్త :** హుజూర్‌నగర్ సర్కిల్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించేవారిపై కఠిన చర్యలు తీసుకొనున్నట్లు సిఐ చరమందరాజు హెచ్చరించారు. హుజూర్‌నగర్ లో పేకాట ఆడుతున్న ఇంటిపై రైడ్ చేసి ఐదుగురు ను అరెస్టు చేసినట్లు శుక్రవారం సిఐ తెలిపారు.ఈ నెల 4 న పట్టణం లోని ఎస్‌బిఐ బ్యాంకు పక్కన ఉన్న ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నారన్న సమాచారం తో సిఐ తన సిబ్బంది తో ఆ ఇంటిపై దాడి చేశారు.పోలీసుల దాడిలో ప్రభుత్వం నిషేధించిన అందర్-బహార్ ఆడుతున్న ఐదుగురు ను పట్టుకున్నారు.వారి నుంచి రూ 22 వేలనగదు,మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ చరమంద రాజు తెలిపారు.

# వైభవంగా గణేష్ నిమజ్జన మహోత్సవం

**వివిధ కళారూపాలతో కోలాటాలతో శోభాయాత్ర**

**కోదాడ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:**



గత తొమ్మిది రోజులుగా పట్టణంలోని పలు వార్డులలో, అపార్ట్మెంట్లలో పూజలు అందుకున్న గణనాథుడి నిమజ్జనోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించబడింది. నియోజకవర్గ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రంగా థియేటర్ వద్ద వేదిక ఏర్పాటు చేసి వాడవాడ నుండి వచ్చిన గణనాథులకు వివిధ పక్షాల రాజకీయ నాయకులు అధికారులు వీడ్కోలు పలికారు. గణనాథుల శోభాయాత్రలో వివిధ కళారూపాలు కోలాటాలు



నృత్యాలతో సందడి చేస్తూ ప్రధాన రహదారిపై శోభాయాత్ర కన్నుల పండుగ నిర్వహించబడింది. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో తొమ్మిది రోజులపాటు జరిగిన వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా ముగియడం పట్ల మండపాల కమిటీ నిర్వాహ కులకు అభినందనలు తెలిపారు. పలు వినాయక మండపాల వద్ద కమిటీ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. శోభాయాత్ర లో పాల్గొన్న భక్తుల దాహార్తి తీర్చేందుకు స్థానిక స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో నాయకులు వేనేపల్లి చందర్రావు,



చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, వంగవీటి రామారావు, పైడిమర్రి సత్యబాబు, ఓరుగంటి ప్రభాకర్, ముత్తవరపు పాండురంగారావు, వెంపటి వెంకటేశ్వరరావు, నూనె సులోచన, కనగాల నారాయణ, బొలిశెట్టి కృష్ణయ్య, పార సీతయ్య, బషీర్, కందుల కోటేశ్వరరావు, నీలా సత్యనారాయణ, గరినే శ్రీధర్, ఉమామహేశ్వరి, ఓరుగంటి పురుషోత్తం, జనార్ధన్ చారి, గుండ్ల రాజశేఖర్, యాద సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. పట్టణ ఎస్ఐ సుధీర్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

## ఘనంగా గణనాథుని శోభాయాత్ర


**మునగాల ,సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:**



మునగాల మండల కేంద్రంలో గణేష్ శోభాయాత్రను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల. కోటేశ్వరరావు మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా నవరాత్రులు పూజలు అందుకున్న గణనాథునికి కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ప్రశాంత వాతావరణంలో పాల్గొనాలన్నారు. నిమజ్జన సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారికి సూచించారు. గణనాథుని డప్పు వాయిద్యాల మధ్య కోలాటం మధ్య అంగరంగ వైభవంగా గ్రామ పురవీధుల గుండా తిప్పుతూ నిమజ్జన వేడుకల్లో సాగారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికి దారి చూపేది ఉపాధ్యాయుడే

**ఆలేరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:**



సమాజానికి దారి చూపేది ఉపాధ్యాయుడేనని విఆర్ కాలేజ్ అధ్యాపకులు కమలాకర్ అన్నారు శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వి ఆర్ కాలేజ్ ప్రిన్సిపల్ నాలం అయ్యప్ప, రామకృష్ణ విద్యామందిర్ ప్రిన్సిపాల్ బండిరాజుల శంకర్, ఎవరెస్ట్ హైస్కూల్ ప్రిన్సిపాల్స్ విజయ్ కుమార్-అనిత, ప్రగతి హైస్కూల్ ప్రిన్సిపాల్ కాయితీ ప్రభాకర్ రెడ్డి, ప్రియదర్శిని అవార్డు గ్రహీత డా. తిరునగిరి శ్రీనివాస్ లను వారికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ నిర్వాహకులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.

## నేడు ముసాయిదా జాబితా విడుదల

**నడిగూడెం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:**

నేడు జిల్లా వ్యాప్తంగా జడ్పిటిసి, ఎంపీటీసీ ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల చేయనున్నారు. ఆ తర్వాత అభ్యంతరాల స్వీకరించి తుది జాబితా ప్రకటిస్తారు. ఓటర్ల జాబితాలతో పాటు పోలింగ్ స్టేషన్ల వివరాలను కూడా ప్రకటించనున్నారు. ఈనెల 8 న జిల్లా, మండల స్థా యిలో రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహిస్తారు. అభ్యంతరాలను స్వీకరించి ఈ నెల 9న పరిష్కరిస్తారు. ఈనెల 10న తుది జాబితా విడుదల చేస్తారు. జిల్లాలో 23 జడ్పిటిసి స్థానాలు 235 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. వీటన్నిటికి సంబంధించి ఓటర్ల ముసాయిదా జాబితాలతో పాటు పోలింగ్ స్టేషన్ల వివరాలను కూడా నేడు విడుదల చేయనున్నారు. ఈ మేరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పరిషత్ అధికారులు అదే పనిలో నిమగ్నమయ్యారు.

## ఖోఖో లో రఘునాధపురం బాల బాలికలు ప్రథమ స్థానం

**రాజాపేట సెప్టెంబర్ 5 ప్రభాతవార్త.**



మండల సమాఖ్య క్రీడలలో ఖోఖో విభాగంలో మండలంలోని రఘునాధపురం జడ్పిహెచ్ఎస్ ప్రథమ స్థానంలో నిలిచి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. అండర్ 17 బాలుర విభాగం ఖోఖో లో ప్రథమ స్థానం, అండర్ 14 బాలికల విభాగం ఖోఖో లో ప్రథమ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. రాజపేట మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో జరిగిన క్రీడలలో డీఈఓ సత్యనారాయణ చేతుల మీదుగా బహుమతులు పొందినట్లు పి ఇ టి ఎన్ కృష్ణమూర్తి, ప్రధాన ఉపాధ్యాయులు మనోజ్ కుమార్ తెలిపారు. పలువురు విద్యార్థులను అభినందించారు.

## మహానందిలో రఘునాథపురం ఆర్యవైశ్యుల వినాయక నిమజ్జనం

**రాజాపేట, సెప్టెంబర్ 5 ,ప్రభాతవార్త:**



రాజాపేట మండలం రఘునాథపురం ఆర్యవైశ్యులు నెలకొల్పిన నవరాత్రి ఉత్సవాల గణనాథున్ని శుక్రవారం మహానందిలో నిమజ్జనం చేశారు. అనంతరం యాగంటి పుణ్యక్షేత్రాన్ని దర్శించుకున్నారు. రఘునాథపురం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల సిద్ధి లింగం ఆధ్వర్యంలో సాంప్రదాయ దుస్తులతో నదిలో నిమజ్జనం చేశారు.




## నడిగూడెంలో అన్నదానం

**నడిగూడెం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:**



స్థానిక గ్రామపంచాయతీ వద్ద ఏర్పాటుచేసిన వినాయక నవరాత్రుల్లో భాగంగా శుక్రవారం అన్నదానం నిర్వహించారు. వడ్డెర సంఘం ఆధ్వర్యంలో నవరాత్రులు నిర్వహిస్తున్నారు. అన్నదానంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు. అంతకుముందు వినాయకవిగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు దంపతులు పీటలపై కూర్చున్నారు. కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతమ్మ అన్నదానంలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజల అనంతరం తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమం ముగిసింది.

## తాడ్వాయి సొసైటీలో నేడు సర్వసభ్య సమావేశం

**మునగాల, సెప్టెంబర్ 5 ,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని తాడ్వాయి సొసైటీలో శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు సొసైటీ ఇంచార్జి కార్యదర్శి చందా .ప్రవీణ్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం అభివృద్ధి సంఘం యొక్క పని విధానాలపై చర్చించనున్నట్లు తెలిపారు. సంఘ పరిధిలోని సభ్యులు సకాలంలో హాజరుకావాలన్నారు. దీర్ఘకాలిక స్వల్పకాలిక రుణాలు తీసుకొని కట్టే విధానంపై చర్చించడం తెలిపారు. సహకార సంఘం బ్యాంక్ రైతులకు చేస్తున్న విధివిధానాలపై పూర్తిస్థాయిలో చర్చించనున్నట్లు తెలిపారు.

## వారోత్సవాలు విజయవంతం చేయాలి

**నడిగూడెం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:**

జిల్లా వ్యాప్తంగా ఈనెల 10 నుండి నిర్వహించే వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజా సమస్యలపై ఉద్యమాలను మరింత ఉధృతం చేయాలన్నారు. సాయుధ రైతాంగ పోరాట యోధుల ఆశయాలే సిపిఎం నాయకులకు ఆదర్శమని అందుకు అనుగుణంగానే ఉద్యమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వారోత్సవాలను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.

## నియామక పత్రాలు అందజేత

**నడిగూడెం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:**

జిల్లాలో గ్రామ పాలన అధికారులు(జిపిఓ) లకు శుక్రవారం నియామక పత్రాలు అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఈ పత్రాలను అందుకున్నారు. జిల్లాకు 182 మంది జిపిఓ లను నియమించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం జిపిఓ పోస్టులను సృష్టించిన సంగతి తెలిసిందే. గతంలో పనిచేసిన విఆర్ఓ, వీఆర్ఏలు జిపిఓ పోస్టులకు దరఖాస్తులను చేసుకోగా అర్హత సాధించిన వారిని సెలెక్ట్ చేశారు. జిల్లాలో 259 మంది వీఆర్వో, వీఆర్ఏలు పరీక్షలు రాయగా 182 మంది ఉత్తీర్ణులై అర్హత సాధించారు. వీరంతా ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు స్వీకరించారు. ఇక పోస్టింగు ఇవ్వనున్నారు. ఈనెల 8 నాటికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పోస్టింగ్ ఆర్డర్లు తీసుకోనున్నారు. గ్రామాల్లో రెవెన్యూ సమస్యలు పరిష్కారానికి వీరి నియామకము ఎంతగానో తోడ్పడుతుంది.

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా చత్రు నాయక్




గరిడేపల్లి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త : గరిడేపల్లి మండల విద్యాధికారిగా బాధ్యతలు నిర్వహిస్తూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెడ్మాస్టర్ గా పనిచేస్తున్న పానుగోతు చత్రు నాయక్ రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికయ్యారు. హైదరాబాదు రవీంద్రభారతిలో రాష్ట్ర ప్రభుత్వం గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నవీన్ నికోలాస్, ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రానా చేతుల మీదుగా ఆయన ఈ అవార్డు అందుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్న వేదికపై నుంచి అవార్డు అందుకోవటం పట్ల మండల విద్యాధికారి చత్రు నాయక్ తనకు ఎంతో సంతోషం కలిగించిందని పేర్కొన్నారు. ప్రస్తుతం గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెడ్మాస్టర్ గా విధులు నిర్వహిస్తూ అదనంగా మండల విద్యా అధికారిగా బాధ్యతలు చేపట్టారు. జిల్లాస్థాయిలో ఎన్నో అవార్డులు పొందిన చత్రు నాయక్ రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక కావడం పట్ల మండల ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ మిర్యాలగూడ మండలం లోని తక్కెళ్ళపాడు తండా గ్రామానికి చెందినవారు. 1997 లో ఉద్యోగం పొందిన ఆయన మొదటిసారిగా నల్గొండ జిల్లాలోని రామన్నపేట మండలం పల్లివాడ గ్రామంలో ఉపాధ్యాయునిగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. 1999 నుంచి 2003 వరకు మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు ప్రాథమిక పాఠశాలలో పనిచేశారు. 2003 నుంచి 25 జూలై వరకు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా సూర్యాపేట జిల్లా చిలుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన పని చేశారు. 2005 నుంచి 2009 జూన్ వరకు నల్గొండ జిల్లాలోని నిడమనూరు మండలం ముకుందాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తూ అదనంగా నిడమనూరు మండల విద్యాధికారిగా పనిచేశారు. 2009 నుంచి 2017 జూన్ వరకు నల్గొండ జిల్లా వేములపల్లి మండలం శెట్టిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ మండల విద్యాధికారిగా అదనపు బాధ్యతలు నిర్వహించారు. అదే సమయంలో వేములపల్లి, మిర్యాలగూడ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలకు ప్రత్యేక అధికారిగా పని చేశారు. అనంతరం 2023 వరకు సూర్యాపేట జిల్లా మఠంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ మఠంపల్లి, గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకీడు మండలాలకు మండల విద్యాధికారిగా సుదీర్ఘకాలం పనిచేశారు. 2023 సంవత్సరం నుంచి ప్రస్తుతం గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ గరిడేపల్లి మండల విద్యాధికారిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి చత్రునాయక్ మాట్లాడుతూ తాను పనిచేసిన ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడం, సంబంధిత పాఠశాల ఆవరణలో మొక్కలను విరివిగా నాటడం లాంటి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటివరకు సుమారు 6, మొక్కలను నాటడం జరిగిందన్నారు.

మఠంపల్లి పాఠశాలలో 680, గరిడేపల్లి ఉన్నత పాఠశాలలో 500 కు పైగా మొక్కలను నాటి వాటిని సంరక్షించి పెంచినట్లు తెలిపారు. ఇప్పటివరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రధానోపాధ్యాయులుగా మండల విద్యాధికారిగా అనేకసార్లు ఉత్తమ అవార్డులను అందుకున్నానని తెలిపారు. తాను పనిచేసిన ప్రతి పాఠశాలలో 10వ తరగతిలో 100!! ఉత్తీర్ణతను సాధించడం జరిగిందని తెలిపారు. ప్రధానోపాధ్యాయులుగా తాను పనిచేసే పాఠశాలతో పాటు మండల విద్యాధికారిగా మండలంలోని అన్ని పాఠశాలల్లో ప్రభుత్వం నుంచి రావాల్సినటువంటి అన్ని సౌకర్యాలను కల్పించేందుకు తన వంతు బాధ్యతగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. తాను పనిచేసిన ప్రతి పాఠశాలలో సహచరులైన ఉపాధ్యాయులు, విద్యార్థుల సహకారంతోనే తాను ఈ విజయాలను సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులు తనతో పాటు సమయపాలన పాటించడమే కాక క్రమశిక్షణ తో ఉండేందుకు తన సహచర ఉపాధ్యాయులు విద్యార్థులు సహకరించడమే కాక ఎంతో ప్రోత్సాహాన్ని అందించడం ద్వారా తాను ఈ ఘనతను సాధించినట్లు తెలిపారు. తన ఉద్యోగం ప్రారంభించి ఇప్పటివరకు ఆకస్మిక సెలవులు తప్ప ఎలాంటి ఇతర సెలవులను ఇప్పటివరకు వినియోగించుకోలేదని తెలిపారు. అట్టడుగు వర్గాల నుంచి వచ్చిన కుటుంబ నేపథ్యం ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరి సహకారంతో ప్రోత్సాహంతో నేడు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికైనట్లు తెలిపారు. తన ఉద్యోగ బాధ్యతల నిర్వహణలో సహకరించిన ఉపాధ్యాయులకు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# యూరియా సరఫరాలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

**బిఆర్ఎస్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి**



గరిడేపల్లి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

తప్పదని ఆయన హెచ్చరించారు. యూరియాను రైతులకు 5 వందల రూపాయలకు బ్లాక్ మార్కెట్ అమ్ముతుంటే వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు అన్నారు. మంత్రి ఉత్తంకుమార్ నియోజకవర్గంలో రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నారని, 266 రూపాయలున్న యూరియాను 500 రూపాయలకు బ్లాక్ లో అమ్ముతుంటే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎందుకు స్పందించట్లేదని ఆయన ప్రశ్నించారు? పోలీసులు అమాయకులపై అక్రమ కేసుల బనాయింపుపై ఎస్పీ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని, ఇదే పద్ధతి కొనసాగితే మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ చట్టబద్ధంగా అమలు చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.అనంతరం ఇటీవల మృతి చెందిన కొత్తగూడెం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ నకిరేకంటి ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.సమావేశంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గుగులోతు కృష్ణ నాయక్ హుజూర్నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, హుజూర్నగర్ సీనియర్ నాయకులు కే ఎల్ ఎన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచి కీతా రామారావు, మాజీ ఎంపీటీసీ కడియం నళిని వెంకట్ రెడ్డి, పొలంపల్లి ఆనంద్ బాబు,తెలపాటి నరేష్, నట్టే సైదయ్య, పెండెం వీరయ్య చామకూరి అంజి, మండవ నాగేశ్వరావు, బండ్ల గోపాల్, రమేష్, రాజ మహమ్మద్, నరేందర్ ,బొల్లెపల్లి కాశయ్య ,గడ్డం యాదగిరిరెడ్డి ,అంజయ్య ,నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కేపురంలో ముమ్మరంగా క్లోరినేషన్

కామేపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : ఆర్కే పురం పంచాయతీ పరిధిలోని రామకృష్ణాపురం,హరిచంద్ర పురం, శ్రీరామ్ నగర్ లో పంచాయతీ కార్యదర్శి లింగంపల్లి నాగలక్ష్మి ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది శుక్రవారం ముమ్మరంగా క్లోరినేషన్ కార్యక్రమాలను నిర్వహించారు.రహదారులకు ఇరువైపులా బ్లీచింగ్ చల్లారు. రహదారులకు ఇరువైపులా నాటిన మొక్కలకు నీళ్లు పోశారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా ప్రజలు తమ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.

## కార్మిక వ్యతిరేక జి ఓ లను రద్దు చేయాలి

గరిడేపల్లి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :



కార్మికులకు నష్టం కలిగించే జీవోలను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని కార్మిక సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు పిట్ట గణేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం గరిడేపల్లి లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాట్ నుంచి కార్మిక వ్యతిరేక విధానాలను తీసుకొస్తుందని ఆరోపించారు. కార్మికులకు నష్టం కలిగించే అనేక జీవోలను కేంద్ర ప్రభుత్వం జారీ చేయటం విచారకరమన్నారు. ఒక కార్మికుడు చనిపోతే రెవిన్యూ డివిజన్ పరిధిలో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండేదని, కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు దానిని రద్దు చేస్తూ రాష్ట్ర లేబర్ కమిషనర్ పరిధిలో దరఖాస్తు చేసుకోవాలంటూ కొత్త జీవోను తీసుకురావడం ఆందోళన కలిగిస్తుందన్నారు. కార్మికులకు ఇబ్బంది కలిగించే ఈ జీవోను వెంటనే రద్దుచేసి గతంలో ఉన్న జి ఓ నే అమలు చేయాలని ఆయన కోరారు. కార్మికుల కష్టాలు పరిస్థితులు తెలుసుకొని పాలకులు వారికి ఇబ్బంది లేకుండా ఉండే జీవో లను అమలు చేయాలని ఆయన కోరారు.

## వైద్యం వికటించి వ్యక్తి

### మృతి సుధా నర్సింగ్ హోమ్ ముందు ఆందోళన



....ఆలేరు సెప్టెంబర్ 5 ప్రభాతవా



వైద్యం వికటించి వ్యక్తి మృతి చెందిన ఘటన ఆలేరు పట్టణంలో శుక్రవారం చోటుచేసుకుంది. యాదగిరిగుట్ట మండలం కమటంగూడెం గ్రామానికి చెందిన ఏనుగుల మోహన్ కుమారుడు ఉదయ్ (42) ఛాతిలో నొప్పి రావడం తో వైద్యం కోసం సుధా నర్సింగ్ హోమ్‌కు రాగా చికిత్స నిమిత్తం ఇంజక్షన్ ఇవ్వగా ఉదయ్ పరిస్థితి విషమించగా మారింది. వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సదరు సుధా నర్సింగ్ హోమ్ డాక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వెళుతూ మార్గమధ్యలోనే ఉదయ్ మృతి చెందాడు, అక్కడి నుండి సుధా నర్సింగ్ హోమ్ వద్దకే మృత దేహాన్ని తీసుకువచ్చిన కుటుంబ సభ్యులు డాక్టర్ల నిర్లక్ష ్యం వల్లనే మృతి చెందాడని ఆరోపిస్తూ, మృతదేహాన్ని హాస్పిటల్ ముందు ఉంచారు. జాతీయ రహదారిపై మృతదేహాన్ని పెట్టి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మృతుని కుటుంబాన్ని ఆదుకొని నిర్లక్ష ్య వైద్యం చేసిన డాక్టర్ ప్రతాప్ రెడ్డి ని చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సుధా నర్సింగ్ హోమ్ లో డాక్టర్ చికిత్స వల్లనే పరిస్థితి విషమించి మృతి చెందాడన్నారు. ఉదయ్ మృతి పట్ల కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తూ, హాస్పటల్ వైద్యుల నిర్లక్ష ్యమే కారణమని ఆరోపించారు. మృతదేహాన్ని హాస్పటల్ ముందు ఉంచి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని, నిర్లక్ష ్య వైద్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రోడ్డు పై రాస్తారోకో నిర్వహించారు. మృతుని భార్య కావేరి ఫిర్యాదు మేరకు సి ఐ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలిస్తా మన్నారు.

## ఘనంగా ఘననాదుడి పూజలు

యాదగిరిగుట్ట సెప్టెంబర్ 5 ప్రభాతవా



యాదగిరిగుట్ట పట్టణంలోని బీసీ కాలనీలో గణేశ్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మహిళలు సామూహిక కుంకుమార్చన అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించి భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమంలో పూజలు భజనలు నిర్వహించారు,దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.గల్లీ వాసులు మహిళా మణులు కలిసి భజనలు నృత్యాలు చేస్తూ ఆనందంగా గడిపారు.

# భక్తి శ్రద్దలతో గణేష్ శోభాయాత్ర,నిమజ్జనం

**కొండమల్లేపల్లి,5సెప్టెంబర్,ప్రభాతవార్త:** మండల పరిధిలోని గుమ్మవెల్లి గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా వస్తున్న ఆనవాయితీ ప్రకారం కులమతాలకు అతీతంగా గణేష్ నిమజ్జనఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మంగళవాయిద్యాలు, మహిళల కోలాటం, యువతీ యువకుల నృత్యాలనడుమ శోభాయాత్ర కన్నులపండుగగా జరిగింది. గుమ్మడవెల్లి గ్రామంలో వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకొని 9రోజులపాటు విశేష పూజలు అందుకున్న గణనాథులను



శుక్రవారం నిమజ్జనం చేశారు. ముందుగా పూజలు నిర్వహించి, వాహనాల్లో వినాయకులను ఊరేగింపుగా తరలించారు. గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు, చిన్నారులు కోలాట, ఆటపాటలు, నృత్యాలు, భజనలనడుమ భక్తి శ్రద్ధలతో నిమజ్జనంలో పాల్గొన్నారు. గణేష్ శోభాయాత్ర నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సిఐ నవీన్‌కుమార్, ఎస్ఐ అజ్మీర రమేష్‌ల ఆధ్వర్యంలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, వివిధ పార్టీల ముఖ్యనాయకులు మాజీ ప్రజాప్రతినిధులు, యువజనసంఘాల నాయకులు, గ్రామప్రజలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయకుని నిమజ్జన వేడుకలు



**తుర్కపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవా**

త్తుర్కపల్లి మండల కేంద్రంలోని చత్రపతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలతెలిపిన ఘనపయ్య తొమ్మిది రోజులు పూజలు అందుకొని శుక్రవారం ఘనంగా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా వినాయకుని లడ్డూ వేలం నిర్వహించి, ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని యూత్ సభ్యులు వైభవంగా నిర్వహించారు. మహిళలు సాంస్కృతిక పాటలతో కోలాటాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఛత్రపతి యూత్ అసోసియేషన్ సభ్యులు డొంకెన రాజు గౌడ్, కలసికం జగదీష్, కురెళ్ల సందీప్, ఆకుల వినయ్, ఆకుల సాయిరాం, పాముల బాలకృష్ణ, ఎలుగల భాను, ఆకుల దుర్గ ప్రసాద్, కందుకూరి వేణు, డొంకేన వంశీ ,బషీర్, ఆకుల శివ కుమార్, పాముల రాజు, పాముల భాస్కర్, పాముల మహేష్, ఆకుల భాను, ఎలుగల భాను, బింగి సాయి, మణికంఠ తదితరులు పాల్గొన్నారు

## మేకల దొడ్డి పై కుక్కల దాడి

**.... రాజాపేట సెప్టెంబర్ 5 ప్రభాతవా**



రాజాపేట మండలం నమిల గ్రామానికి చెందిన దేశ పాండే రాములు కు సంబంధించిన మేకల దొడ్డిపై కుక్కల మంద శుక్రవారం సాయంత్రం దాడి చేశాయి. దీంతో వీడు మేక ఏ పిల్లలు కుమారి 50 వేల విలువైనవి మృతి చెందాయని బాధిత రైతు తెలిపారు..

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



**తుర్కపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవా**

త్తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి గ్రామానికి చెందిన దేవుని లక్ష్మయ్య అనారోగ్యంతో మరణించడంతో ఆయన కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యాన్ని శుక్రవారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎరుకల వెంకటేష్ గౌడ్, ఓబీసీ సెల్ జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరుప్పుల మల్లేష్, నాయకులు బాలయ్య, ధ్యాన బోయిన బొందయ్య, వీసం రాజయ్య, కొండం వెంకటేష్ గౌడ్, కొడాలి రామస్వామి యాదవ్, గొప్ప కొండల్ రెడ్డి, నరేష్, ప్రవీణ్ నల్ల రాజు, కోట జహంగీర్, కోట భాస్కర్, కోట గణేష్, ఉపేందర్, యాకూబ్ ,కృష్ణ, మల్లేష్, జయరాములు, మల్లయ్య, నరసింహులు ,ఆంజనేయులు పాల్గొన్నారు

## యూరియా సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



**చింతలపాలెం (ప్రభాత వార్త) సెప్టెంబర్ 5:**

రాష్ట్రంలో రైతులకు యూరియా సరఫరా చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని హుజూర్నగర్ కో ఆర్డినేటర్ ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలో ఏర్పాటు చేసిన పత్రిక విలేఖరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతన్నలకు అండగా బిఆర్ఎస్ పోరాటం చేస్తుందని, యూరియా అందక రైతులు కష్టాలు పడుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదు. సీజన్లో ఎంత యూరియా అవసరమో అంచనా వేయలేని ప్రభుత్వం అధికారంలో ఉండటం రైతులకు దురదృష్టం అన్నారు. రైతు బంధు, రైతు బీమా, కిట్లు, పల్లె ప్రగతి వంటి పథకాలతో రైతులు రాజుల్లా జీవించారని కెసిఆర్ పాలనను ఆయన గుర్తు చేశారు. ప్రతి ఏడాది ఫిబ్రవరి, మార్చిలోనే యూరియా టెండర్లు పిలిచి ముందస్తుగా ప్రణాళిక చేసేవారు. కానీ ఇప్పుడు రైతులు పిఎసిఎస్ సెంటర్ల వద్ద క్యూలో నిలబడుతున్నారు. మంత్రి గా ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి ఉత్తమ్ ఇలాకాలో రైతుల సమస్యలను ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. అదే విధంగా స్థానిక సంస్థల ఎన్నికలను 42!! బీసీ రిజర్వేషన్‌తో చట్టబద్ధంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులు, కేసులు ఆపాలని , పంచాయతీల్లో పోలీసుల జోక్యం నిలిపేయాలన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వడ్డీతో సహా జరుగుతున్న అన్యాయాలకు జవాబు చెబుతామని తెలిపారు.. కార్యక్రమంలో కేవిఎన్ రెడ్డి, హుజూర్నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, చింతలపాలెం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పి. శ్రీనివాస్, నాయకులు మైబెల్లి మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ యాదవ్, కందుల శ్రీనివాస్ రెడ్డి, గోవింద్ రెడ్డ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గణనాథుని శోభాయాత్ర

**మునగాల సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**



మునగాల మండల కేంద్రంలో గణేష్ శోభాయాత్రను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల. కోటేశ్వరరావు మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా నవరాత్రులు పూజలు అందుకున్న గణనాథునికి కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ప్రశాంత వాతావరణంలో పాల్గొనాలన్నారు. నిమజ్జన సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారికి సూచించారు. గణనాథుని డప్పు వాయిద్యాల మధ్య కోలాటం మధ్య అంగరంగ వైభవంగా గ్రామ పురవీధుల గుండా తిప్పుతూ నిమజ్జన వేడుకల్లో సాగారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## వేలంలో వినాయకుడి లడ్డు దక్కించుకున్న ముత్యాలు



**మునుగోడు సెప్టెంబర్ 05 ప్రభాత వార్త**

వినాయక చవితి సందర్భంగా చొల్లెడు గ్రామంలోని ఒకటో వార్డులో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో లడ్డు వేలం పాట శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేలం పాటలో గ్రామానికి చెందిన జనిగల ముత్యాలు రేణుక అత్యధికంగా 27,116 రూపాయలతో లడ్డు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ముత్యాలు మాట్లాడుతూ, "వినాయకుని ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి. పాడి పంటలు బాగా పండాలి" అని ఆకాంక్షి ంచారు. గ్రామస్థుల ఉత్సాహం, భక్తి, సంఘీభావం ఈ కార్యక్రమాన్ని మరింత ప్రత్యేకంగా మార్చింది. ఈ వేడుకలో గాదగోని ప్రసాద్, మాదాసు సతీష్, కదిరి అశోక్, అనిల్, బొడ్డు మహేష్, భైరవండ సతీష్, నరేష్, కొంపల్లి శ్రీశైలం, వాలే హరీష్, శివ తదితరులు పాల్గొన్నారు.


## లడ్డూ వేలంపాట..



**చండూరు రూరల్,5సెప్టెంబర్,ప్రభాతవార్త:**

చండూరు మండలంలోగల మెండువారిగూడెం(కస్తాల)గ్రామంలో శుక్రవారం మెండు యూత్ ఆధ్వర్యంలో గణేష్ మండపందగ్గర లడ్డూ వేలంపాట ఒక లక్ష,6వేల,116 రూపాయలకు మెండు సందీప్‌రెడ్డి వేలంపాటతో లడ్డు కైవసం చేసుకున్నారు. కొబ్బరికాయ వేలంపాట రూ. 20వేలతో మెండు జాన్‌రెడ్డి వేలంపాటలో కైవసం చేసుకున్నారు. ఆపిల్ పండ్లను 16వేల రూపాయలకు మెండు మహేందర్‌రెడ్డి వేలంపాటలో కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మెండువారిగూడెం మెండు యూత్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శివాలయ దేవస్థానం నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం



**గట్టుప్పల్,5సెప్టెంబర్,ప్రభాతవార్త:**

బ్రహ్మశ్రీ మాడ వెంకటరమణశర్మ ఆధ్వర్యంలో శుక్రవారం గట్టుప్పల శివాలయ దేవస్థాన నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారం ఘనంగా జరిగింది. గౌరవాధ్యక్షులుగా మాదగాని సత్తయ్యగౌడ్, గౌరవ సలహాదారుగా రాపోలు మధుసూదన్, అధ్యక్షుడుగా గంజి కృష్ణయ్య, కార్యనిర్వాహక అధ్యక్షుడుగా చెరుపల్లి ఆంజనేయులు, ఉపాధ్యక్షులు కర్నాటి వెంకటేశం, బొల్లేపల్లి వెంకటేశం, భీమగాని మల్లేశం, ప్రధాన కార్యదర్శి మోదుగు సత్తిరెడ్డి, కోశాధికారి బావాండ్ల శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు కర్నాటి సుధాకరర్, సంగేపు శ్రీహరి, నీలాంటి వెంకటేశంలతోపాటు మరో 17మంది సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు నామని జగన్నాథం, ముత్తారెడ్డి, పున్న కిశోర్, చిలుకూరు అంజయ్య, బండారు శ్రీరాములు, ఆనందు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

# గురువులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

## ఎన్ డిసిఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డి.....!!



**ప్రభాతవార్త కేతేపల్లి సెప్టెంబర్ 5** ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన మన మొదటి ఉపరాష్ట్రపతి రెండవ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి శుభాకాంక్షలు. ఎన్ డిసిఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో రూపుదిద్దుకుంటుంది. కాబట్టి అలాంటి భావి భారత పౌరులను తీర్చిదిద్దే గురువుల పట్ల మనం ఎల్లప్పుడూ కృతజ్ఞతా భావం కలిగి ఉండాలి. ఉపాధ్యాయుల కేవలం విద్య మాత్రమే కాకుండా నైతిక సమాజ విలువలని నేర్పిస్తూ జాతీయ భావాన్ని మనలో పెంపొందిస్తారు అలాంటి మంచి ఉపాధ్యాయులకు నా పాదాభివందనం. అజ్ఞానం అనే అంధకారాన్ని పారద్రోలి జ్ఞానం వైపు తీసుకెళ్లే మార్గదర్శకులు మన గురువులు. గురువు యొక్క అడుగుజాడల్లో నడిచిన వారికి అపజయం అనేది ఉండదు. మన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎప్పుడూ కూడా విద్యకు పెద్దపీట వేస్తూ ప్రోత్సహించే కార్యక్రమాలను మాత్రమే చేస్తూ వస్తుంది. నేడు ఏర్పడిన రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో మొదట డీఎస్సీ ద్వారా 11,000 ఉపాధ్యాయ పోస్టులను రిక్రూమెంట్ చేయడం, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం,విద్యా సంవత్సరం ప్రారంభంలోనే పుస్తకాలు అందించడం ప్రభుత్వ పాఠశాలలో పారదర్శకతను పెంచడం కోసం విద్యార్థులకు, టీచర్లకు ఫేషియల్ రికగ్నైజేషన్ సిస్టం తేవడం దీనితో పాటు ప్రభుత్వ స్కూళ్లను పెంచి హాజరు శాతం పెంచడం లక్ష్యంగా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేయడం హర్షణీయం. మన జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఎన్నో వేలమంది విద్యార్థులను తీర్చిదిద్దిన కళాశాలను నిర్మించడం. మన ఎమ్మెల్యే వేముల వీరేశం ఉద్దీపన ఫౌండేషన్ ద్వారా విద్యా కార్యక్రమాలను పర్యవేక్షిస్తూ విద్యాధికారులను నిరంతరం అప్రమత్తం చేస్తూ విద్యా వ్యవస్థకు కట్టుబడి పనిచేస్తున్నారు. గురువులందరికీ ఉపాధ్యాయ దినోత్సవం శుభాకాంక్షలు వారు తెలియజేశారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

చిట్యాల, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



మారుతున్న విద్యావ్యవస్థకు అనుగుణంగా ఉపాధ్యాయ లోకం మారుతూ విద్యార్థి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ రాష్ట్ర అధ్యక్షులు సాధన మధు సూదన్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణం లో శుక్రవారం ట్రస్మ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు గురుపూజోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సైదా నాయక్ తో కలిసి ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యారంగంలో పెను మార్పులు చోటు చేసుకుంటున్నాయని, నూతన టెక్నాలజీలతో విద్యాబోధన కొనసాగుతుందన్నారు. వాటిని అనుసరిస్తూ విద్యాభ్యాసం చేసేలా ఉపాధ్యాయులు పరిణతి చెందాలని సూచించారు. కార్పోరేట్ వ్యవస్థ గ్రామ మండల స్థాయికి అతివేగంగా పాకుతుందని బడ్జెట్ పాఠశాలల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. కాలానికి అనుగుణంగా పాఠశాలలను అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగాలని ఆయన ఆకాక్షించారు. సైదా నాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ వృత్తి పట్ల అలసత్వం వహిస్తే సమాజంలో సంఘ విద్రోహ శక్తులు పెరిగిపోవడానికి అవకాశం ఏర్పడుతుందని అన్నారు. ఉపాధ్యాయుల పైన భావితరాల వికాసం, తద్వారా దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. సంఘం మండల శాఖ అధ్యక్షుడు ఎం డి జమీరోద్దీన్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సంఘం జాతీయ సలహాదారులు కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పల్లె వినయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు ముక్కామల రామ్మోహన్, నాయకులు సుందర్ రాజ్, గట్టు అలెగ్జాండర్ రెడ్డి, కే శ్రీధర్, శంకర్, పెద్ది నరేందర్, ప్రకాష్, పంతంగి నరసింహ, నమ్ముల ఆనంద్ కుమార్, బొడిగ విజయ్ కుమార్, బొడిగ రవీందర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండలంలోని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను శాలువాలు జ్ఞాపకలతో సన్మానించారు.

## మానవసేవే మాధవసేవ...

## మానవతా దృక్పథం చాటుకున్న ఉషయ్య

నార్కట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 5



సాటి మనిషికి సహాయపడాలి అని గుణాలు ప్రతి ఒక్కరు పెంపొందించుకోవాలని పలుమార్లు పలుచోట్ల కార్యకర్తలతో నాయకులతో చెప్పే మండల పార్టీ అధ్యక్షుడు ఉష చెప్పడమే కాదు దాన్ని ఆచరించి కూడా చూపించారు. మండలంలోని బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన వికలాంగుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవి రెడ్డి ప్రతాప్ రెడ్డి కి 40 వేల రూపాయలు విలువచేసే విద్యుత్ బ్యాటరీ ట్రై సైకిల్ ను నార్కట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య తన సొంత డబ్బులను వెచ్చించి అందజేశారు. వికలాంగులకు తన సొంత నిధులతో సహాయం అందించి మానవతా దృక్పథాన్ని చాటుకున్న మండల అధ్యక్షుడు ఊశయ్యను పలువురు నాయకులు, కార్యకర్తలు అభినందించారు. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి కరుణాకర్ రెడ్డి,నల్లబోతు సత్తయ్య, చిరుమర్తి ధర్మయ్య, గుత్తా నర్సి రెడ్డి, పల్లె నరేందర్ రెడ్డి, సోమనబోయిన మల్లయ్య, మోదుగు శేఖర్ రెడ్డి, కల్లూరి నర్సింహా,బొడిగె స్వామి,కొంపల్లి సైదులు, చిరుమర్తి అశోక్, సోమన బోయిన వెంకన్న, సోమనబోయిన లింగయ్య,మంద లింగయ్య,బిజ్జాల వెంకన్న, బిజ్జల రాంబాబు, బింగి శ్రీనివాస్, సోమన బోయిన స్వామి, సోమన బోయిన రవి, సోమనబోయిన లింగయ్య,కుక్కల వెంకన్న, మేడి రామారావు,చాడ రాజురెడ్డి,సోమనబోయిన మధు, సోమన బోయిన నాగరాజు, విశ్వనాధుల గణేష్,సోమనబోయిన మచ్చగిరి,రసమళ్ళ కృష్ణయ్య,సోమనబోయిన సందీప్, కొంపల్లి బాలరాజు, బింగి సాయిరాం తదితరులు పాల్గొన్నారు..

## దాన గుణం చిన్నతనం నుంచి అలవాటు కావాలి...

*నార్కెట్ పల్లి, ప్రభాతవార్త సెప్టెంబర్ 05*

తల్లిదండ్రులు దానగుణాన్ని చిన్నతనం నుంచే తమ పిల్లలకు అలవాటు చేయడం వల్ల వారిలో సామాజిక బాధ్యత పెరుగుతుంది అని మనం స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు దైద నాగరాజు అన్నారు. గత సంవత్సర కాలానికి పైగా మనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రూపాని వెంకన్న లత మనవరాలు రూపాని వైష్ణవి మొదటి పుట్టినరోజు సందర్భంగా వారి తల్లితండ్రులు రూపాని రాజు రాధికా,నిరుపేదలకు నిస్సహాయులకు బాటసారులకు బిక్షాటన చేసేవారికి 200 మందికి అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాజు రాధికా మాట్లాడుతు తమ కూతురు మొదటి పుట్టినరోజున ఫంక్షన్ హాల్లో కాకుండా నిరుపేదల మధ్య అన్నదానం చేయించాలి అనుకున్న తన కల నిజమైందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. మనం స్వచ్ఛంద సంస్థ ఎంతోమంది అభాగ్యుల ఆకలి తీరుస్తుందని, తన కూతురు పుట్టినరోజున ఇంతమంది నిజమైన, అర్హులైన నిరుపేదల ఆకలి తీర్చేలా ఉపయోగపడినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఆహారం సేవించిన వారి దీవెనలు తన కూతురికి ఇస్తుంటే ఆ సంతోషం కొన్ని కోట్లు ఇచ్చినా పొందడం సాధ్యం కాదని ఇంతటి మంచి కార్యాన్ని చేపడుతున్న దైద నాగరాజుకి ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో దాతలు కుటుంబ సభ్యులు, సంస్థ నిర్వాహకులు పాల్గొన్నారు.






## కుంకుమ పూజా కార్యక్రమంలో పాల్గొన్న కేతేపల్లి మహిళలు

ప్రభాతవార్త కేతేపల్లి సెప్టెంబర్ 5



వినాయక చవితి నవరోత్సవాలలో భాగంగా శుక్రవారం రోజు కుంకుమ పూజ కార్యక్రమాన్ని కేతేపల్లి మండలంలో మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శివాలయంలో మట్టి వినాయకుడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు,అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రస్తుత శివాలయ చైర్మన్లు సంకోజు జేజయ్య,కేశవరెడ్డి, అధ్యక్షులు వెంకటనర్సయ్య యాదవ్, అలుగుబెల్లి జోగి రెడ్డి, ముదిరెడ్డి వీరారెడ్డి,రాచకొండ రమేష్, రవి, అక్కనపల్లి సోమయ్య, శ్రీను,అనిత, రమాదేవి, విజయ, మాధవి, మంగమ్మ అధిక సంఖ్యలో భక్తులందరూ పాల్గొన్నారు.

## 1,80,000 పలికిన గణపతి లడ్డూ ధర

చిట్యాల, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మున్సిపాలిటీలోని పెద్దబ్బాయిగూడెం కాలనీలో పీజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక ఉత్సవాల చివరి రోజు లడ్డూను వేలం వేయగా రెడ్డిపల్లి చంద్రయ్య సుగుణ దంపతులు 1, 80,016 రూపాయలకు స్వామి వారి లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్నారు. రెండు కేజీల లడ్డును సామల లక్ష్మారెడ్డి భాగ్యలక్ష్మి ్మ దంపతులు 50వేల 16 రూపాయలకు వేలంలో పొందారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు ఎలిమినేట్ రవీందర్ రెడ్డి, నర్సిరెడ్డి, ఎస్.కె మొబిన్, తుమ్మల శివకుమార్, భోగరాజు రాజు, తుమ్మల ఓం ప్రకాష్, నిమ్మల సురేష్, సాయి, నాగరాజు, నవీన్, కొండ శివ, నూనె రవి, పోషబోయిన సైదమ్మ, పద్మ, అంజమ్మ, నాగమణి, సుగుణ, భాగ్యలక్ష్మి ్మ, నరసింహ తదితరులున్నారు.

## 1.45లక్షలు పలికిన రాంనగర్ లడ్డు

**కట్టంగూర్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త** మండల కేంద్రంలోని రాంనగర్ లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద గల లడ్డు వేలం పాటలో రాంనగర్ కు చెందిన అబ్బగోని సైదులు గౌడ్ కలమ్మ దంపతులు లక్ష నలభై ఐదువేల రూపాయలకు లడ్డు వేలం పాటలో పాడి దక్కించుకున్నారు.



# పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**ఎలాంటి ఘర్షణలు, ప్రమాదాలు లేకుండా జాగ్రత్తగా వహించాలి..**

**రోడ్లు, భవనాలు, సినిమాటో గ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



**నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త, సెప్టెంబరు 5 :** సంస్కృతీ సంప్రదాయాలను పాటిస్తూ పండగలను ప్రశాంతంగా జరుపుకోవాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. వినాయక నవరాత్రుల ముగింపు సందర్భంగా శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని పాత బస్తీ లోని హనుమాన్ పురాలో ఏర్పాటు చేసిన ఒకటవ నంబర్ వినాయక విగ్రహానికి మంత్రి పూజాధిక్యాలు నిర్వహించి గణేష్ శోభ యాత్రను ప్రారంభించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో గడచిన 30 సంవత్సరాల నుండి ఎలాంటి సంఘటనలకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో వినాయక ఉత్సవాలను, నిమజ్జనాన్ని నిర్వహించుకోవడం సాంప్రదాయంగా వస్తున్నదని అన్నారు. ఈ సంవత్సరం కూడా అలాగే శాంతియుత వాతావరణం లో వినాయక శోభాయాత్ర, నిమజ్జనం నిర్వహించాలని యువతకు సూచించారు. ప్రత్యేకించి యువకులు ఎక్కడా అత్యుత్సాహం ప్రదర్శించవద్దని కోరారు. నల్గొండ పట్టణంలో మత సామరస్యంతో పాటు ,అన్ని మతాలను గౌరవిస్తూనే అభివృద్ధిని కొనసాగిస్తున్నామన్నారు. 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాన్ని మొదలుపెట్టామని, లతీఫ్ సాహెబ్ దర్గా గుట్ట ,బ్రహ్మంగారి గుట్టలకు 150 కోట్ల రూపాయలతో ఘాట్ రోడ్లు నిర్మిస్తున్నామని, 30!! పనులు పూర్తయ్యాయని చెప్పారు. ప్రభుత్వం ఈ సంవత్సరం వినాయక మండపాలకు ఉచితంగా విద్యుత్తును ఇవ్వడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ అన్ని శాఖల సిబ్బంది గణేష్ ఉత్సవ కమిటీల సహకారంతో క్రమశిక్షణను పాటిస్తూ 9 రోజుల పాటు జిల్లాలో గణేష్ నవరాత్రులను ప్రశాంతంగా జరుపుకున్నారని, గణేష్ శోభాయాత్ర తో పాటు, నిమజ్జనాన్ని కూడా ఇదేవిధంగా కొనసాగించాలని ఆమె కోరారు. నల్గొండ జిల్లాలో ప్రజలు గంగా, జమున ,తెహజీబ్ సాంప్రదాయాన్ని పాటిస్తారని అన్నారు . వినాయక నిమజ్జనం సందర్భంగా జిల్లా యంత్రాంగం తరఫున భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి ఒక్కరూ చెడు అలవాట్లను మానుకొని మన పూర్వీకులు ఇచ్చిన ఆదర్శాలు, సందేశాల స్ఫురణతో నిమజ్జనంలో పాల్గొనాలని, ఒక సంకల్ప దీక్షతో అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ గణేష్ శోభ యాత్ర, నిమజ్జనాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా 2000 వేల మందితో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. నల్గొండ పట్టణంలో వెయ్యి మంది పోలీసులను నియమించామని, టీఎస్ ఎస్పి స్పెషల్ పోలీస్ బెటాలియన్ కూడా జిల్లాకు వచ్చిందని దీనికి తోడు క్రైమ్ టీములను ఏర్పాటు చేశామని ,భద్రత పరంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తామని, హైదరాబాద్ తర్వాత నల్గొండ జిల్లాలోనే పెద్ద ఎత్తున వినాయక శోభాయాత్ర నిర్వహిస్తారని, ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం నిర్వహించేందుకు గణేష్ ఉత్సవ కమిటీలు, అన్ని మతాలవారు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ముందుగా హనుమాన్ నగర్ గణేష్ విగ్రహ కమిటీ అధ్యక్షులు ఇటుకల కృష్ణయ్య మాట్లాడారు. నల్గొండ ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కర్నాటి యాదగిరి, వక్త వెంకట్ నివాస్, చింత సాంబమూర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ ,మాజీ జెడ్పిటిసి, లక్ష్మయ్య, గుమ్మల మోహన్ రెడ్డి, తదితరులు వినాయక విగ్రహానికి పూజలు నిర్వహించారు.

# గణేష్ నిమజ్జన ప్రారంభ కార్యక్రమంలో ఉద్రిక్త

**అధికార ప్రతిపక్ష నాయకుల మధ్య మాటల యుద్ధం**



**నల్లగొండ, ప్రభాతవార్త, సెప్టెంబరు 5 :** నల్లగొండ జిల్లా కేంద్రం లో ప్రతిష్టాత్మకమైన ఒకటవ నెంబర్ వినాయక విగ్రహం వద్ద రాజకీయ రచ్చ చెలరేగింది. నల్లగొండ పట్టణం పాతబస్తీ ఒకటో నంబర్ వినాయకుడి వద్ద నిమజ్జన ప్రారం భ కార్యక్రమంలో శుక్రవారం ఉదయం అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటామాట పెరిగి తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమట ిరెడ్డి వెంకట్ రెడ్డి నిమజ్జన ప్రారంభోత్సవం సందర్భంలో ప్రసంగిస్తుండగా బీజేపీ నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా రాజకీయాలు ప్రస్తావించడమే మిటని బీజేపీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్య క్తం చేశారు. దీనికి తోడు బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి స్టేజి పైకి పిలవకపోవడంతో బిజెపి శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంఘటనతో కాంగ్రెస్, బీజేపీ నేతల మధ్య తోపులాటతో ప్రారంభమై ఓ దశలో ఘర్షణ వాతావరణం నెలకొంది. దీంతో వెంటనే తేరుకున్న పోలీసులు జోక్యం చేసుకొని ఇరు వర్గాలను నిలువరించే సందర్భంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ క్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్‌కి వర్షిత్ రెడ్డిని తరలిస్తుండగా పోలీసులను బీజేపీ కార్యకర్తలు, నేతలు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, బీజేపీ నేతలకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసు కుంది. ఈ నేపథ్యం లో వారిని అక్కడి నుంచి పోలీసులు పంపించే పనిలో పడ్డారు. అన్యాయంగా బీజేపీ నేతలను అరెస్ట్ చేస్తే చూస్తు ఊరుకోమని హెచ్చరించారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహారిస్తున్నారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు... వర్షిత్ రెడ్డి విడుదలకు కంచర్ల డిమాండ్.. ఘర్షణ వాతావరణం నేపద్యంలో అరెస్ట్ అయన బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి విడుదలకు నల్లగొండ మాజీ ఎ మ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి డిమాండ్ చేస్తూ బైఠాయించారు. వర్షిత్ రెడ్డిని విడుదల చేసేంత వరకు నిమజ్జన యాత్ర ప్రారం భించేది లేదంటూ భీష్మించుకుని కూర్చున్నారు. జిల్లా ఎస్పీతో మాట్లాడేందుకు ప్రయ త్నించినా స్పందించడం లేదని ఆరోపించారు. ఈ నేపద్యంలో కొద్ది సమయం తర్వాత నాగం వర్షిత్ రె డ్డిని పోలీసులు విడుదల చేయడంతో వివాదం సద్దుమణిగింది. దీంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.




## గంగ ఒడికి..గణపయ్యలు..

**మహిళల కోలాట నృత్యాలతో శోభయమానంగా గణేష్ శోభయాత్ర**



**నల్గొండ టౌన్ సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:** నల్గొండ మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు గరుడాద్రి నగర్ లో వినాయకుడి శోభాయాత్ర కన్నుల పండుగగా లంబోదరుడిని శోభయాత్ర కాలనీ వాసులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలోని మహిళలు, యువత, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని కోలాటాలతో నృత్యం చేస్తూ, డప్పు వాయిద్యాల నడుమ ఆడుతూ పాడుతూ ప్రతి వీధి తిరుగుతూ అత్యంత కమనీయంగా మేళ తాళాలతో ఊరేగుతూ ముందుకు సాగారు. ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. కాలనీ భక్తుల నవరాత్రులు విఘ్నేశ్వరుడు పూజలు అందుకొని గంగమ్మ ఒడికి చేరుకుంటున్నారని, వారి దయ కృప కాలనీ ప్రజలపై ఉండాలని, వారి ఆశీస్సులతో కాలనీ ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.

## రామలింగాలగూడెం దేవాలయం అభివృద్ధికి కృషిపాశం రామ్ రెడ్డి

**సెప్టెంబర్ 5 ప్రభాతవార్త తిప్పర్తి** తిప్పర్తి మండలం రామలింగాలగూడెం గ్రామంలో భక్త మార్కండేయ గుడిలో ప్రత్యేక పూజలు చేసి గుట్ట పైన ఆంజనేయ స్వామి విగ్రహానికి వెళ్లేందుకు మెట్లు శంకుస్థాపన కార్యక్రమానికి శుక్రవారం జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ తిప్పర్తి మాజీ జెడ్పిటిసి శ్రీ పాశం రామ్ రెడ్డి తమ వంతుగా 50 వేల అందజేశారు గుడి దినదిన అభివృద్ధి చెందాలని అన్నారు ఆ భక్త మార్కండేయ దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట్ల రవీందర్ రెడ్డి నల్గొండ మార్కెట్ చైర్మన్ జూకూరి రమేష్ డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ పాదురి శ్రీనివాస్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సుధీర్ గ్రామం మాజీ సర్పంచ్ ముత్తినేని శ్యామ్ సుందర్ వనపర్తి అంజయ్య ఆలయ కమిటీ చైర్మన్ వనపర్తి శ్రీనివాస్ మాజీ ఎంపిటిసిలు ముత్తినేని నాగేశ్వరరావు కిన్నెర అంజి మాజీ సర్పంచులు గుండా సత్యనారాయణ రొట్టెల రమేష్ జాకటి మోష సతీష్ రెడ్డి దొంతినేని నాగేశ్వరరావు తండు సాయిలు కోన జానయ్య బీసీ సెల్ అధ్యక్షులు వనపర్తి శ్రీరాములు నాయకులు నడపరాజు శ్రీనివాస్ గోదా కృష్ణారెడ్డి రాగి మురళి దాసరి వెంకన్న పాంపాటి గణేష్ వివిధ గ్రామాల నాయకులు ఖమ్మంపాటి కృష్ణయ్య పాశం జనార్దన్ రెడ్డి ఖమ్మంపాటి వెంకన్న వనపర్తి సైదులు వనపర్తి శేఖర్ వనపర్తి నాగయ్య సైదులు రాములు జానయ్య తదితరులు పాల్గొన్నారు

# రోగులకు తక్కువ ధరలతో నాణ్యమైన వైద్యం అందించాలి

**మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ..**

**నవ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం**

**నల్లగొండ ప్రభాతవార్త సెప్టెంబరు 5:** ఆధునిక అన్ని సౌకర్యాలతో నూతన నవ్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు అభినందనీయమని రోగులకు అతి తక్కువ ధరలతో నాణ్యమైన వైద్యం అందించాలని నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం నల్గొండ పట్టణంలోనల్లగొండ పట్టణంలోని భాస్కర్ టాకీస్ (డి ఎం హెచ్ ఓ కార్యాలయం సమీపంలో) వద్ద నూతన హంగులతో నవ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి డాక్టర్ చెరుకు సుధాకర్ తో కలిసి హాస్పిటల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ చెరుకు సుహాస్ ఆధ్వర్యంలో నడుస్తున్న నవ్య హాస్పిటల్ పేద వర్గాలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందిస్తోందని తెలిపారు. పట్టణ ప్రజలకు, ముఖ్యంగా బలహీన వర్గ పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారనుందన్నారు. కనగల్, తిప్పర్తి మార్గాల నుండి వచ్చే రోగులకు కూడా ఈ ఆసుపత్రి సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నారు. నవ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ చెరుకు సుహాస్ ప్రముఖ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు డాక్టర్ చెరుకు సుధాకర్ కుమారుడు కాగా డాక్టర్ సుహాస్ మాట్లాడుతూ ప్రతి పేదవానికి అందుబాటులో ఉండే విధంగా తక్కువ ఖర్చుతో అత్యాధునిక వైద్య సేవలను అందిస్తానన్నారు. "ప్రజల ఆరోగ్యం మా మొదటి కర్తవ్యం" అని డాక్టర్ సుహాస్ తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ వలి, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మైనారిటీ నాయకులు కలీమ్, పట్టణ పార్టీ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్, మాజీ కౌన్సిలర్లు మారగోని గణేష్, రావుల శ్రీనివాస్ రెడ్డి, గుండ్రెడ్డి యుగంధర్ రెడ్డి, పల్లె రంజిత్ కుమార్, గుండెబోయిన జంగయ్య, అబ్రార్ తదితరులు పాల్గొన్నారు.



# పెద్దచెరువు వద్ద గణేష్ ఘాట్ ను సందర్శించిన ఎమ్మెల్యే

**నిమజ్జనాలు సజావుగా సాగేటట్లు ప్రతి ఒక్కరూ సహకరించాలి**

**భువనగిరి రూరల్ సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** భక్తులు సంయమనంతో అధికారుల సూచనలు పాటించి నిమజ్జనాలు పూర్తి చేయాలని స్థానిక శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి కోరారు. శుక్రవారం భువనగిరి పెద్ద చెరువు వద్ద గణపతి నిమర్జన కార్యక్రమానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గణేష్ గాట్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవినాయక నిమర్జనాలను పరిశీలించి నిమజ్జన కార్యక్రమాలు సజావుగా జరిగే టట్లు చూడాలని రెవెన్యూ, మున్సిపల్, పోలీస్, సంబందిత అధికారులకు పలు సూచనలు చేసారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అగస్ట్ 28న అధికారులతో సందర్శించడం జరిగిందని వారం రోజులలో ప్రత్యేక ఘాట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.నిమర్జనాలు సజావుగా జరిగే విదంగా రెండు భారి క్రేన్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్, సబ్ ఇన్స్పెక్టర్లు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, పూర్వపు ప్రాథమిక పాఠశాలలో ఖాళీలు భర్తీభువనగిరి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త: యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని 35 పూర్వపు ప్రాథమిక పాఠశాల లో బోధకురాలు ,ఆయాల



ఖాళీలు భర్తీ చేయనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి కే. సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నియామకాలు పూర్తిగా కాంట్రాక్టు పద్ధతిలోని యమించడం జరుగుతుందన్నారు.ఈ ఖాళీలను పూర్తిగా మహిళ అభ్యర్థుల నుంచే భర్తీ చేయడం జరుగుతుందని ,7వ తరగతి విద్యార్హత కలిగి ఉండా లన్నారు. దరఖాస్తు చేసే అభ్యర్థులు అదే ఆవాసానికి, అదే మండలానికి, అదే జిల్లాకు చెందినవారు అయి ఉండాలన్నారు .అభ్యర్థుల వయస్సు కనీసం 18 సంవత్సరాలు నుంచి 44 సంవత్సరాల లోపు కలిగి ఉండాలన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు సంబంధిత పాఠశాలల్లో ఈ నెల 12 లోపు దరఖాస్తులు సమర్పించాలని డీఈవో తెలిపారు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన నాయకులు



**రామన్నపేట, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త** పేద మధ్య తరగతి వర్గాల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని జీఎస్టీ లో సంస్కరణలు చేయడానికి హర్షిస్తూ శుక్రవారం బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ సెంటర్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరెకంటి మొగులయ్య మాట్లాడుతూ గతంలో నాలుగు స్లాబులుగా ఉన్న జీఎస్టీని రెండు శ్లాబులుగా మార్చి పేద మధ్యతరగతి వర్గాలకు మేలు చేయడం వల్ల చాలా మేరకు తగ్గుతాయని, దేశ ప్రజలకు ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం నాడు చెప్పిన విధంగా నరేంద్ర మోడీ ఈ కానుకను అందించినట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శివకృష్ణ, స్టేట్ కౌన్సిలర్ నెంబర్ వనం అంజయ్య, మండల ప్రధాన కార్యదర్శి జంగిలి సత్యనారాయణ ,మండల ఉపాధ్యక్షులు బట్టే రమేష్, మండల కార్యదర్శి రేపాక లింగస్వామి ,బిజెపి సీనియర్ నాయకులు గోపగోని ధర్మరాజు, బెల్లి లింగస్వామి ,ముగ్గు నరసింహ, ఏనుతుల సురేష్, కైరంకొండ సంతోష్, సురేష్ ,సుదీర్, సైదులు తదితరులు పాల్గొన్నారు

# కీర్తి పెట్రోకం గ్యాస్ కంపెనీపై తూనికల కొలతల శాఖ ఆకస్మిక తనిఖీ

**తనిఖీలలో బయటపడ్డ తక్కువ బరువు సిలిండర్లు.. కేసు నమోదు సిలిండర్స్ సీజ్...**



**బొమ్మల రామారం సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం లోని రామలింగంపల్లి గ్రామ శివారులో ఉన్న కీర్తి పెట్రోల్ కం గ్యాస్ కమర్షియల్ సిలిండర్లను ఫిల్లింగ్ చేసి హైదరాబాదు లోని హోటల్స్ కి కంపెనీలకు సప్లై చేస్తూ ఉంటారు. గ్యాస్ ఫీలింగ్లో నిబంధన ప్రకారం కేజీలలో తక్కువ నింపి సప్లై చేస్తున్నారు అని పక్కా సమాచారంతో యాదాద్రి భువనగిరి జిల్లా తూనికల కొలతల శాఖ అధికారి కందగడ్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేయగా సిలిండర్లలో నిబంధనల ప్రకారం ఫీలింగ్ చేయడం లేదని తక్కువగా ఫీలింగ్ చేసి విక్రయిస్తున్నారని తేలింది అన్నారు.వెంటనే 15 సిలిండర్లను సీజ్ చేసి కేసు నమోదు చేసాం అన్నారు. పూర్తిగా తనిఖీ చేయగా సరైన పత్రాలు లేవని తూనికల కొలతల శాఖలకు సంబంధించిన పత్రాలు లేవని ఆయన అన్నారు. నిబంధనలు విరుద్ధంగా కీర్తి పెట్రోల్ కమ్ గ్యాస్ కంపెనీ యాజమాన్యం గోగ్యాస్ కంపెనీకి లీజుకి ఇచ్చారు అని ఇష్టానుసారంగా గుడ్ గ్యాస్ కంపెనీ యాజమాన్యం తక్కువ సిలిండర్ నుంచి విక్రయిస్తున్నారు. గతంలో కీర్తి పెట్రో కెమ్ గ్యాస్ కంపెనీ యాజమాన్యం చేశారని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడు ఇద్దరు కుమ్మక్కై వినియోగదారులకు తక్కువ సిలిండర్ నింపి విక్రయిస్తున్నారు. సిలిండర్కు తక్కువగా నింపి లక్షల్లో దండు కుంటున్నారు వినియోగదారుల చట్టం ప్రకారం గ్యాస్ ను కొలమానాల ప్రకారం గ్యాస్ను నింపి వినియోగదారులకు క్వాంటిటీని క్వాలిటీగా అందించాలి కానీ కీర్తి పెట్రోల్ కమ్ గ్యాస్ కంపెనీ యాజమాన్యం గోగ్యాస్ యాజమాన్యం కుమ్మక్కై వినియోదారుల జోబులకు చిల్లులు పెడుతున్నారు ఇంకా తనిఖీలు చేస్తే వారి ఆడిట్ ను తనిఖీ చేస్తే ఎన్నో అక్రమాలు బయటపడతాయని వినియోగదారులు అంటున్నారు. వెంటనే ఇలాంటి కంపెనీపై జిల్లా కలెక్టర్ స్పందించి వినియోగదారుల చట్టం ప్రకారం క్వాలిటీ అండ్ క్వాంటిటీ అందించే విధంగా చర్యలు చేపట్టి కంపెనీపై చర్యలు తీసుకొని మూసివేసే విధంగా చూడాలన్నారు.సామాన్యులు చిన్నచిన్న వ్యాపారులు టిఫిన్ సెంటర్లో చాయి దుకాణాలు మిర్చి బండ్లు వారి కష్టం తో పని చేసుకుంటారు అలాంటి వారికి తక్కువ తూకం సిలిండర్ నింపి విక్ర యించడం ఏంటని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు వెంటనే కంపెనీ పై చర్యలు తీసుకొని మూసివేయాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు....

# 42 వేలకు వేలం పాటలో లడ్డూను దక్కించుకున్న దంపతులు

**రామన్నపేట, సెప్టెంబరు 5 ప్రభాతవార్త**

మండలంలోని జనంపల్లి గ్రామంలో కోట మైసమ్మ కాలనీ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణపతి విగ్రహం వద్ద నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి లడ్డూ వేలం పాట నిర్వహించగా అందులో గ్రామానికి చెందిన బట్టు నరసింహ పార్వతమ్మ దంపతులు 42 వేలకు వేలం పాట పాడి లడ్డూను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో అక్కినపల్లి పూర్ణచందర్, మనోజ్, శివశంకర్ రెడ్డి ,సాయి సింగం, మల్లేష్ ఉపేందర్ రెడ్డి, నవీన్ లక్ష్మీ ృనరసింహారెడ్డి, సింగం మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు



# సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం:

**ఆత్మకూరు(ఎం), సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్ద డంలో ఎంత ముఖ్యమైన పాత్ర పోషిస్తారో, ఉపాధ్యా యులు కూడా అంతే ముఖ్యమైన పాత్ర పోషిస్తారని సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు అన్నారు. శుక్రవారం ఉపాద్యాయ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా పదవి విరమణ పొందిన యాస పద్మారెడ్డి, రచ్చ శంకర్ రిటైర్డ్ ప్రధానో పాధ్యాయులను తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురికి పుష్పగుచ్ఛం, మెమెంటో అందించి శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు మాట్లాడుతూ ఉపాద్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని ఉపాధ్యాయులను అందరు గౌరవించాలని అన్నారు. విద్యార్థులకు మార్గదర్శక వెలుగుగా ఉండి, జ్ఞానాన్ని వ్యాప్తి చేయడం ద్వారా పిల్లల జీవితాలను తీర్చిదిద్దడానికి నిస్వార్థంగా పనిచేసే ఉపాధ్యాయులను గౌరవించడానికి మన దేశంలో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జక్కుల ప్రభాకర్, సుల్తాన్ పురుషోత్తం, పర్కాల నర్సయ్య, శంకరయ్య, మాద నర్సయ్య, జన్నాయికోడె రామలింగయ్య, మజ్జిగ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# దళిత బంధు నిధులు విడుదల చేయాలి

***అడ్డగూడూరు, సెప్టెంబర్ 05 ప్రభాత వార్త:***

దళితుల సంక్షేమం కోసం గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకానికి సంబంధించిన రెండో విడత నిధులను వెంటనే విడుదల చేయాలని అడ్డగూడూరు, మోత్కూర్ మండలాల లబ్ధిదారులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో అర్ధనగ్న ప్రదర్శనతో మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ రెండో విడత దళితబందుకు ఎంపికైన లబ్ధిదారులకు వెంటనే గ్రౌండింగ్ చేయాలన్నారు. ఎన్నోసార్లు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగిన ఫలితం శూన్యమన్నారు. ఫ్రీజింగ్ ఎత్తివేసి వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోబాలెంల నరేందర్, జిల్లా శివాజీ, ఈటికాల ఆంజనేయులు, కడియం నాగన్న, ఈదుల శ్రీనివాస్,బోనాల మహేందర్, గజ్జెల్లి రవి, జక్కుల గిరి, ఇరుగు లక్ష్మణ్, పనుమటి ప్రభు,కూరేళ్ల రమేష్, శ్రీరాముల నర్సింహ, రుద్రాపెళ్లి గణేష్, దాసరి నరేష్, కూరేళ్ల విష్ణు, కడియం స్వామి, రేఖల ఇమ్మానియేల్, తాళ్లపల్లి కృష్ణ, గుగ్గిల భరత్, సురారం రాజు, బండి వెంకటేష్, మందుల విజయ్, తలపాక మహేష్, దర్శనాల మహేందర్, తలపాక శేఖర్, గూడెపు పరమేష్, గూడెపు సుభద్ర, బాలెంల మధు, చిప్పలపెల్లి నరేందర్, సైదులు, సోమన్న, తదితరులు పాల్గొన్నారు.




# మహమ్మద్ ప్రవక్త అడుగు జాడల్లో యువత నడవాలి

**భువనగిరి రూరల్ సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** ప్రపంచ మానవాళికి మార్గ దర్శకులు హజరత్ మహమ్మద్ ముస్తఫా సల్లలాహు అలైహివ సల్లం జన్మదినం సందర్భంగా శుక్రవారం నేషనల్ హ్యూమన్ రైట్స్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి ఎండీ ఇస్తియాక్ అహ్మద్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి లోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ ప్రపంచం మానవాళికి మార్గ దర్శకులు,ప్రేమ,శాంతి, మానవతా విలువలను బోధించిన ప్రవక్త మహమ్మద్ అడుగు జాడల్లో యువత నడవాలని సూచించారు. ఈ పవిత్ర దినం మన జీవితాల్లో శాంతి, ఐక్యత,సంతోషాలు నింపాలని అన్నారు.ఈ కార్యక్రమం లో మైనారిటీ నాయకులు,ఆబెద్ అలీ,అమర్ భాయ్ ఎండీ షానూర్,సయ్యద్ ఆమెర్ ఎండీ బబ్లు,ఎండీ వసీమ్ ఆదిల్,షకీల్ తదితరులు పాల్గొన్నారు.



# నాగార్జునసాగర్ ఎడమ కాలువలో ఇద్దరు వ్యక్తుల గల్లంతు

**వేములపల్లి,/ మాడుగులపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**







ఒకే కుటుంబంలో తండ్రి కొడుకులు నీటిలో గల్లంతవ్వడంతో గ్రామంలో విషాద ఛాయలు  ఎఫ్డిఆర్ఎఫ్ బృందంతో గాలింపు చర్యలు చేపడు తున్నామన్న స్థానిక ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ అధికారులుగణేష్ నిమజ్జన కార్యక్రమంలో అపశృతి చోటు చేసుకుంది.వేములపల్లి మండల కేంద్రంలో నాగార్జున సాగర్ ఎడమ కాలువలో శుక్రవారం ఇద్దరు వ్యక్తులు గల్లంతయ్యారు. ప్రమాదంపై స్థానిక అధికారులు వివరణ ఇస్తూ శుక్రవారం రోజున మాడుగులపల్లి మండలం ఆగామోత్కూర్ గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులు గణేష్ విగ్రహాన్ని నిమజ్జన కార్యక్రమానికి వేములపల్లి మండల కేంద్రంలోని సాగర్ ఎడమ కాలువ పరిధిలోనికి తీసుకువచ్చారని. విగ్రహాన్ని కాలువలో నిమజ్జన కార్యక్రమం ముగించుకున్న తర్వాత  ఆగ మోత్కూర్ గ్రామానికి చెందిన పున్న సాంబయ్య(45)అనే వ్యక్తి కాలువలోనికి దిగి కాళ్ల కడుక్కోవడానికి ప్రయత్నించగా అక్కడే ఉన్న గ్రామపంచాయతీ సిబ్బంది పోలీసు వారు హెచ్చరించగ అక్కడినుండి వెళ్లి పక్కనే ఉన్న మెట్ల దగ్గర దిగి కాళ్లు కడుక్కుంటూ ఉండగా  కాలుజారి నీటిలో పడడం జరిగిందని, అతడు నీటిలో పడిన దానిని గమనించిన అతని కుమారుడు పున్న శివమణి(20)తండ్రిని కాపాడడానికి కోసం నీటిలో దూకగ ఇద్దరు కూడా ఒకరినొకరు అలుముకొని నీటి ప్రవాహానికి కొట్టుకు పోవడం జరిగిందని చెప్పారు.విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,డి.ఎస్.పి రాజశేఖర్ రాజు ప్రమాద స్థలానికి చేరుకుని వెంటనే ఎఫ్డిఆర్ఎఫ్ బృందాన్ని రప్పించడం జరిగిందని వీలైనంత త్వరగా వారిని బయటకు తీసేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు.నిమజ్జన కార్యక్రమ ప్రాంతంలో మొదటి రోజు నుండి అక్కడికి వచ్చినటువంటి ఈతగాళ్ల విషయంలో స్థానిక ఎమ్మార్వో నిరక్ష్యంగా వ్యవహరించడంతో వారు విధులకు రావడం మానివేశారని ప్రమాదం జరిగిన సమయంలో వారు ఉంటే ఇంతటి ఘోరం జరిగి ఉండేది కాదని అక్కడే ఉన్న ప్రత్యక్ష సాక్షులు  చర్చించుకున్నారు.చనిపోయిన వ్యక్తికి ఒక కూతురు కూడా ఉండడంతో గత పది సంవత్సరాల క్రితం తల్లి చనిపోవడం,ఇప్పుడు తండ్రి మరియు అన్న ఇద్దరు మరణించడంతో అనాధ అయిన ఆ చిన్న పాపను చూసి మోత్కూర్ గ్రామంలోని ప్రజలు దుక్కోదృతులు అయితున్నారు.

## మిర్యాలగూడ




## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ఎంఈఓ వెంకటమ్మ

**మాడుగులపల్లి, సెప్టెంబర్ 05 ప్రభాత వార్త**



భావి భరత పౌరులని తయారు చేసే నిత్య శ్రామికులు, నిరంతర జ్ఞాన ప్రధాతలకు, సెప్టెంబర్ 05 ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా, ఉత్తమ ఉపాధ్యాయులుగాఎంపికైన మాడుగులపల్లి మండల విద్యాధికారి సీఎచ్ వెంక టమ్మ, రోడ్లు భవనాల,సినిమాటోగ్రాఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎం పి కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ లు నెల్లికంటి సత్యం, శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లావిద్యాధికారి బొల్లారం భిక్ష పతి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందు కున్నారు. ఈసందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకోవడం సంతోషంగా ఉందని, విద్యార్థుల పట్ల, వృత్తి పట్ల మరింత బాధ్యత పెరింగిందని తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లుకి పలువురి అభినందనలు.

**త్రిపురారం. ప్రభాతవార్త:**



భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా నిర్వహించుకునే ఉపాధ్యాయదినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండలంలోని ఐదుగురు ఉపాధ్యాయులను జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైనట్లు ఎంఈవో రమావత్ రవి నాయక్ తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన మండలానికి చెందిన ఉమ్మడి సైదిరెడ్డి ( జిహెచ్ఎం చెన్నాయి పాలెం), మలికంటి వెంకటేశ్వర్లు( ప్రిన్సిపాల్,ఆదర్శ పాఠశాల కంపసాగర్), జానకమ్మ, కోటేశ్వరరావు, లక్ష్మీనరసయ్య( జిల్లా పరిషత్ పాఠశాల త్రిపురారం ) లను జిల్లా స్థాయిలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు!! భవనాల శాఖ  మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్గొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీలు కేతావత్ శంకర్ నాయక్,సత్యం,  జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవా ర్, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి  తదితర ప్రముఖుల చేత ప్రశంసా పత్రం, జ్ఞాపిక, శాలువాలు పూలమాలతో ఘనంగా వారిని సన్మానిం చిన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మానాన్నల తర్వాత జీవితానికి దారి చూపేది గురువు అని, అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞాన జ్యోతిని వెలిగించే గురువుది తల్లిదండ్రుల తర్వాత స్థానం అన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులు ప్రపంచంతో పోటీపడేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను అన్ని వసతులతో నియోజక వర్గానికి  నిర్మిస్తుందన్నారు. అనంతరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వీరిని పలువురు అభినందించారు.

## మండల స్థాయి క్రీడా పోటీలు పి డి కస్తూరి రవీందర్

**మాడుగులపల్లి, సెప్టెంబర్ 05 ప్రభాత వార్త**



పాఠశాల విద్యార్థులకు,2025 విద్యా సంవత్సరానికి (ఎస్ జిఎఫ్), స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో,అండర్ 14, 17 విభాగం లో, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడలలో విద్యార్థిని, విద్యార్థులకు, సెప్టెంబర్ 6న మండల స్థాయి పోటీలను మాడుగుల పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించ నున్నట్లు,ఈ క్రీడా పోటీలకు కన్వీనర్ గా ఎంఈఓ వెంకటమ్మ, కో, కన్వీనర్ గా పి డి కస్తూరి రవీందర్ వ్యవహా రించునున్నట్లు, మండలం లోని అన్ని పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు ఈ క్రీడలలో పాల్గొనాలని, ఇందులో గెలుపొందిన వారు నియోజకవర్గం స్థాయి పోటీలలో ఆడనున్నట్లు  తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న జుభేదా భేగం

**మాడుగులపల్లి, సెప్టెంబర్ 05ప్రభాత వార్త**



సర్వే పల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా సెప్టెంబర్ 05 న నిర్వహించుకునే ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని, ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపీకై న మండలం లోని, కుక్కడం ప్రాథమికొన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు  జుభేదా భేగం, మాడుగులపల్లి హై స్కూల్ ఉపాధ్యాయుడు కడియం నాగేశ్వరావు, ఆగమోత్కూర్ పాఠశాల కు చెందిన జనార్దన్ లు, శుక్రవారం నాడు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న వారందరికీ, పిఆర్టీయూ మండల బాద్యులు మద్దిరాల నిరంజన్ రెడ్డి, రావుఫ్ లు శుభాకాంక్షలు తెలిపారు.

## సమాజంలో గురువులకు ప్రత్యేక స్థానం

**మిర్యాలగూడ. సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**



సమాజంలో గురువులకు ప్రత్యేక స్థానం ఉన్నదని సామాజికవేత్త డాక్టర్ రాజు, బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్ లు అన్నారు. శుక్రవారం బీసీ భవన్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల ఆధ్వర్యంలో రిటైర్డు అధ్యాపకులు, ఉపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులను సన్మానించారు.విద్యార్డులను ఉత్తములుగా తీర్చిదిద్ది సామాజిక చైతన్యానికి కృషి చేస్తున్న ఉపాధ్యాయుల సేవలు గొప్ప వన్నారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ కోకన్వీనర్లు దాసరాజు జయరాజు, చేగొండి మురళి యాదవ్, గోపి నాయక్, సిరసాల శ్రీనివాస్, కొలా సైదులు,  గిరి, నాగ భూషణం, దుర్గయ్య, సుధాకర్, మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా లో స్వల్ప అంతరాయం.

**త్రిపురారం. ప్రభాతవార్త:**

మండలంలోని కామారెడ్డి గూడెం 33/11 కె.వి విద్యుత్ ఉపకేంద్రం నందు నూతన బ్రేకర్ పనులు జరుగుతున్నందున ఈనెల 6న ( శనివారం) ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2:00 వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఏఈఅ డావత్ బాలు తెలిపారు. శుక్రవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని రకాల వినియోగదారులకు నాణ్యమైన మెరుగైన సేవలందించేందుకుగాను విద్యుత్ సామర్థ్య పెంపును మెరుగుపరచ నున్నందున ఆ ఉపకేంద్రం పరిధిలోని జి. అన్నారం, కామారెడ్డి గూడెం, దుగ్గే పల్లి,బృందావనపురం, కొణతాలపల్లి, కంపాలపల్లి, మునగబాయి గూడెం గ్రామాలలోని  వినియోగదారులు ఈ అసౌకర్యాన్ని గమనించి విద్యుత్ ఉద్యోగులు, సిబ్బందికి సహకరించాలన్నారు.

## పసుపులేటి కుటుంబాన్ని పరామర్శించిన నరసింహారెడ్డి



నేరేడుచర్ల సెప్టెంబర్ 5 ప్రభాతవా

నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న గ్రామంలో నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి, సోషల్ మీడియా వారియర్ పసుపులేటి నరసింహారావు తల్లి అనంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా శుక్రవారంబిఆర్ఎస్ హుజూర్ నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు, అనంతమ్మ చిత్రపటానికిపూలమాలలువేసినివాళులర్పించారు ,ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఎల్లబోయిన లింగయ్య, హుజూర్ నగర్ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్ చార్జి లంకెపల్లి నాగార్జున, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సోమగాని మురళి, ఎస్ సి సెల్ అధ్యక్షుడు గురవయ్య సుదర్శన్, హరీష్, మాజీ డైరెక్టర్ భుజంగరావు, మాజీ సర్పంచ్ సోములు,మలిదశ ఉద్యమకారుడు కాలం సైదులుతదితరులు పాల్గొన్నారు

## బూరుగడ్డ దేవాలయంలో ఘనంగా గోపూజ



హుజూర్ నగర్ రూరల్ ,సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రంలో శుక్రవారం గోపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.మూల విరాట్టులకు ప్రాతఃకాల పూజ, అర్చనలు, అభిషేకాల అనంతరం గోపూజ ను శాస్త్రోక్తంగా అర్చకులు జరిపించారు.అనంతరం శ్రీ గోదా వేణుగోపాల భజన బృందం వారిచే భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపురిశెట్టి హరీష్, మేరీగా కవిత, ఆలయ అర్చకులు హరీష్ కుమారా చార్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, యరగాని గోపాలం, వేముల నరసింహారావు, కోల కృష్ణ ప్రసాద్, పెనుబెల్లి హనుమంతరావు,ములుగు భాస్కర్, సురభి సైదులు,సైదేశ్వర రావు, సత్యనారాయణ, వీరస్వామి, వెంకన్న, అనసూర్యమ్మ,పుష్ప,ములుగు భాస్కర్, వీణ , ఉపేందర్, మమతా ,అరుణమ్మ, రమాదేవి,సత్యవతి, సిబ్బంది, పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతో సంపూర్ణ ఆరోగ్యం..

గరిడేపల్లి,సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :



సమాజంలో ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం సాగు చేస్తే అందరికీ సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సామాజిక వ్యవసాయ కార్యకర్త డా,ములుగూరి గోపయ్య అన్నారు.శుక్ర వారం గరిడేపల్లి మండల కేంద్రంతో పాటు, మండలంలోని వెలిదండ, కతుబ్షాపురం, గడ్డిపల్లి, మర్రికుంటపొనుగోడు,అప్పన్నపేట, కీతవారిగూడెం, రాయనిగూడెం, కట్టవారిగూడెం గ్రామాలలో ప్రకృతి వ్యవసాయం పై రైతు చైతన్య యాత్ర స్వచ్ఛందంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడతూ 60 ఏళ్లుగా చేస్తున్న రసాయన వ్యవసాయంతో నేలసారం తగ్గిందని భవిష్యత్తులో నేలలు సాగుకు పనికి రాకుండా పోతాయాన్నారు.మనుషులకు అనేక ప్రాణాంతక జబ్బులు వస్తున్నాయని తెలిపారు. రైతుల ఆర్థిక అభివృద్ధితోపాటు భవిష్యత్ తరాల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని సేంద్రీయ పద్ధతిలో ప్రకృతి వ్యవసాయం చేయడం మంచిదన్నారు.ప్రతి కుటుంబ ఆరోగ్య అవసరాల కోసం ఎంతో కొంత అయినా ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు.నేల సారం పెరగాలంటే జీవామృతం వాడాలని,చీడ పీడల నివారణకు ఆవు మూత్రం,పేడ ద్రావణం,ఇంకా పలు ద్రావణాలు వాడవచన్నారు.

## వైభవంగా సామూహిక కుంకుమార్చనలు

మేళ్లచెరువు సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీగోదా భూనీల సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, స్థానిక శ్రీవాసవి భవన్‌లో శుక్రవారం శ్రీగణపతి స్వామివారి నవరాత్రుల ఉత్సవ కార్యక్రమాలు 9వ రోజులో భాగంగా సామూహిక సహస్రనామ కుంకుమార్చనలు, పంచామృత అభిషేకములు, శ్రీగణపతి,శ్రీదుర్గాదేవి, శ్రీమహాలక్ష్మిదేవి, శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారికి అష్టోత్తర శతనామ అర్చనలు, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు,కీర్త నలు, అన్నప్రసాద వితరణ, పలు సాంస్కృతిక కార్యక్రమాలు అన్ని గ్రామాలలో, అన్ని దేవాలయాలలో కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమాల లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ,సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణ మా చార్యులు,నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవా చార్యులు, బట్టర్ శేషు,స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవా చార్య, మారేపల్లి పవన్ కుమారాచార్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్య అవసరం



హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :

సమాజంలో విలువలతో కూడిన విద్యాబోధన అవసరమని హుజూర్ నగర్ మండల ప్రభుత్వ పెన్షనర్ల సంఘం గౌరవ అధ్యక్షులు అంకతి అప్పయ్య అన్నారు. శుక్రవారం ప్రభుత్వ పెన్షన ర్ల కార్యాలయంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమం అసోసియేట్ అధ్యక్షులు ఎంఎస్ఎ న్ రాజు అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా అంకతి అప్పయ్య మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు సామాజిక స్పృహ, బాధ్యత నేర్పించే విధంగా విద్య బోధించినప్పుడే డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఆశయాలు నెరవేరుతాయని అన్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎల్ వెంకటే శ్వర్లు, ఉసా రవికుమార్, తుమ్మ విజయ్ మేరీ, పొదిల తెరిసా, శంభుని రాధా దుర్గ, బెల్లంకొండ రామలక్ష్మి లను శాలువా మె మెంటోళ్లతో సత్కరించారు. సమావేశంలో రిటైర్డ్ ఉద్యోగులు ఎంబి దేవదానం, రఘునాథ్, నారప్ప రాజు వెంకటేశ్వరరావు, ధర్మూరి వెంకటేశ్వర్లు, మొహినో దిన్, తాటి ప్రభాకర్ రెడ్డి, కెవిఎన్ మూర్తి, చంద్రయ్య, లక్ష్మయ్య, జక్కుల వెంకటేశ్వర్లు, వేముల వెంకటేశ్వర్లు, చెన్నా సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ టీచర్స్ కు ఘన సన్మానం



హుజూర్‌నగర్ టౌన్ సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గొట్టే నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో ప్రైవేట్ టీచర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సంద ర్భంగా టీపీటీఏ రాష్ట్ర అధ్యక్షులు గొట్టే నాగరాజు యాదవ్ మాట్లాడుతూ కరోనా విపత్కర పరిస్థి తుల్లో ఎన్నో కష్టాలను ఎదుర్కొని, విద్యార్థుల భవిష్యత్తును కాపాడిన ప్రైవేట్ టీచర్ల సేవలు వెలకట్టలేనివని అన్నారు. సమాజానికి వెలుగు నిచ్చే గురువులను గుర్తించి సత్కరించుకోవడం అందరి బాధ్యత అని అన్నారు. ప్రైవేట్ టీచర్ల సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు టీపిటీఏ నిరంత రం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మన్నెం నాగరా జు, జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల రాంబాబు, పింగ ళి నర్సిరెడ్డి నియోజక వర్గ ఉపాధ్యక్షులు కృష్ణకుమారి నాగేంద్రబాబు, కవిత, విజ య్ కుమార్, పిల్లి ఆనంద్, సునీత, వెంకటేశ్వర్లు, సిం గం నాగమణి, రాకేష్ శ్రీని వాస్ లు !!పాల్గొన్నారు.




## ఉపాధ్యాయ దినోత్సవం



నేరేడుచర్ల సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

ఇంపాక్ట్ హరివిల్లు క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా,క్లబ్అధ్యక్షులు,మోటివేషనల్ స్పీకర్, యాంటీ డ్రగ్ సోల్జర్ సరికొప్పుల నాగేశ్వర రావు ఆధ్వర్యం లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, చీకటిని తొలగించి జీవితంలో వెలుగులన్నింపేది అజ్ఞానం నుండి విజ్ఞానం వైపు అడుగులు వేయించేది గురువు అందుకే మన పురాణాల్లో ఆచార్యదేవోభవని గురువుకి గొప్ప స్థానాన్ని ఇచ్చారని, ప్రతి వ్యక్తి జీవితంలో ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి వెళ్లాలంటే దానికి గురువే ఒక మార్గదర్శకం, గురువు చెప్పిన మార్గంలో నడుస్తూ ఎంతోమంది గొప్పస్థాయిలో ఉన్నారు అని తెలిపారు, అనంతరం కేక్ కట్ చేసిప్రభుత్వ ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి, జ్ఞాపకలను అందజేశారు,ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ట్రైనర్, నారి సెల్ డైరెక్టర్,యాంటీ డ్రగ్ సోల్జర్ వీరవెల్లి శ్రీలత , ఇంపాక్ట్ ట్రైనర్ క్లబ్ ట్రెజరర్ పోలిశెట్టి శ్రీధర్ , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు , ఉపాధ్యాయులుప్రభాకర్ రెడ్డి , యూసుఫ్ , నర్సకుమారి , జ్యోతి, స్రవంతి, సుజాత, వెంకటరెడ్డి , రామస్వామి పాల్గొన్నారు

## 8 న కలెక్టర్ కార్యాలయం ముట్టడి

నేరేడుచర్ల సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

ఈనెల 8 న వ్యవసాయ కార్మికుల సమస్యలుపరిష్కారించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘంసూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు శుక్రవారం కోరారు, గత శాసనసభ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు, వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12,000 ఆత్మీయ భరోసా హమి నేటికీ అమలు కావడం లేదన్నారు, మునిసిపల్ కేంద్రాల లో కూడా ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ ప్రకటించారని గుర్తు చేశారు, ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఉపాధి కూలీలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని ఉపాధి కూలీల కుటుంబాల పిల్లలకు ఉచిత నిర్బంధ విద్యా అందించాలని ఉపాధి కూలీలకు ఆరోగ్య భరోసా కల్పించాలని సంవత్సరానికి 200 రోజులు పని కల్పించి రోజుకు 700 రూపాయలు అందించే విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక చర్యలు చేపట్టాలిని కోరారు,

## ఘనంగా సర్వేపల్లి జయంతి

నేరేడుచర్ల సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



నేరేడుచర్ల లోలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని, జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు , ఈ సందర్భంగా రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు, అనంతరండిస్ట్రిక్ట్ చైర్పర్సన్లు లయన్ బట్టు మధు, లయన్ చల్లా ప్రభాకర్ రెడ్డి లు మాట్లాడుతూఉపాధ్యాయ వృత్తి అన్నిటిలో గొప్పది. సమాజానికి వివిధ రంగాలలో నైపుణ్యం కలిగిన వ్యక్తులను తీర్చిదిద్దే అవకాశం గురువులకే లభిస్తుందని. తల్లిదండ్రుల తర్వాత గురువుకు సమాజంలో ఉన్నతమైన స్థానం కల్పించబడిందనీ. అలాంటి గురువులనుస్మరించుకోవడం గర్వకారణంఅన్నారు లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి షేక్ యూసుఫ్ కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు, మాజీ అధ్యక్షులు జిలకర రామస్వామి, మూలగుండ్ల వెంకటరెడ్డి, లాయర్ విశ్వనాథం, తక్కెళ్ళ నాగార్జున, పోనుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసకుమారి, ఇంపాక్ట్ మోటివేషనల్ స్పీకర్, ట్రైనర్ వీరవల్లి శ్రీలత, ఉపాధ్యాయులు జ్యోతి, అరుణ,స్రవంతి, శ్రీధర్ పాల్గొన్నారు.

# ప్రాణనష్టానికి 25లక్షలు...పంట నష్టానికి 30,000 ఇవ్వాలి

మీ మాటలు మీరు తప్పక అమలు చేయాలి
మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

రాజాపేట, సెప్టెంబర్ 5 ,ప్రభాతవార్త:

ఉత్తర తెలంగాణలో అతివృష్టితో మృతి చెందిన వారికి 25 లక్షలు, పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 30000 చెల్లించాలని, ప్రతిభక్షంలో ఉన్న సమయంలో రేవంత్‌రెడ్డి, సీతక్క ప్రస్తుత వ్యవసాయశాఖ మంత్రి అన్న మాటలను గుర్తు చేసిన ప్రభుత్వ మాజీ విప్, ఆలేరు మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.శుక్రవారం రాజాపేట మండల కేంద్రంలో యువ సంకల్ప యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద ప్రభుత్వ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బి ఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మీరు డిమాండ్ చేసినదే ఇప్పుడు చెల్లించాలని అన్నారు.సీతక్క ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మూటలు మోస్తూ సాయం చేస్తున్నట్టు సోషల్ మీడియాలో ప్రచారం చేసుకున్నారని మంత్రి అయ్యాక మూటలు తీసుకొని ప్రజలకు సాయం ఎందుకు చేయడం



లేదని ఆమె ప్రశ్నించారు. మంత్రులందరూ క్షేత్రస్థాయిలో పర్యటించాలని డిమాండ్ చేశారు.మండల అధ్యక్షులు సట్టు తిరుమలేశ్, సంధిల భాస్కర్, మధుసూదన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, బెడిదే వీరేశం, గోపగని యాదగిరి, మర్ల నాగరాజు, మేక వెంకట్ రెడ్డి, ములుగు సోమ లింగం, జశ్వంత్, దొంకెన మహేందర్, అంకటి సుదర్శన్, గుర్రం నర్సింహులు, గజ్జెల రాజు, రాములు నాయక్, లక్ష్మణ్ నాయక్, బాలకృష్ణ, వెంకటేశం లు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

తుర్కపల్లి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో దేశంలో జిఎస్టి స్లాబ్‌లు తగ్గించి నిత్యవసర సరుకులు తగ్గించినందుకు గాను కృతజ్ఞతతో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, ప్రతి భారతీయుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే దేశంలో బిజెపి పార్టీ ఉండాలని అన్నారు. జిఎస్టి తగ్గించడం ద్వారా ఎలక్ట్రానిక్ రంగంలో వినియోగదారులకు,పారిశ్రామిక రంగంలో, వ్యవసాయ రంగ వినియోగ దారులు,అన్ని రంగాల్లో వినియోగదారులకు ఉపశమనం కలుగుతుందని అన్నారు.ఈకార్యక్రమంలో జిల్లాకార్యదర్శి కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్,జిల్లా కౌన్సిల్ సభ్యులు చాంద్ పాషా,జిల్లా గిరిజన మోర్చా ప్రధానకార్యదర్శి మాలోతు రమేష్,జిల్లా గిరిజన మోర్చా ఉపాధ్యక్షుడు బానోతు శంకర్,యువ మోర్చా జిల్లా కార్యదర్శి మేకలపాండు,మండల సీనియర్ నాయకులు కందుకూరి చలమయ్య,దొంకని రాజు గౌడ్,పెండెం నరసింహులు గోనె కృష్ణ ,కందుకూరి వేణు,గుండెబోయిన మల్లేశం,శ్రీకాంత్ నాయక్,మోహన్ నాయక్ పాల్గొన్నారు.

## రాజపేట లో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం


రాజాపేట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ రాజపేట మండల శాఖ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ ఫొటోకి శుక్రవారం పాలాభిషేకం చేసారు. రాజపేటలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు మేకల రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సామాన్యుల కేంద్రప్రభుత్వం అని, రైతు ప్రభుత్వం అని విద్యార్థుల ప్రభుత్వమని అని గుర్తు చేయడం కోసమే నరేంద్ర మోడీ జి. ఎస్. టి. స్లాబ్స్ తగ్గించి దసరా, దీపావళి కానుక ఇవ్వారన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మెందు భగవాన్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ పుట్ట వీరయ్య, పట్టణ అధ్యక్షులు సాధనబోయిన శంకర్, సీనియర్ నాయకులు దాచేపల్లి శ్రీనివాస్, జిల్లా యువమోర్చా నాయకులు బూరుగు శేఖర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు బొంగోని నర్సింలు,కార్యదర్శి షాపురం శ్రీశైలం, కాకల్ల నవీను,యువమోర్చా నాయకులు మార్కా శివ,కోయ మధు, సంగెమ్ మధు,భూక్య గణేష్‌నాయక్,రేగొండ మాధవులు,మెందు మణి కుమార్ రెడ్డి,చింతం వేణు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాలోకెల్లా అన్నదానం మిన్న


యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:



అన్ని దానాలోకెల్లా అన్నదానం మిన్న అని తదూరి ప్రభాకర్ అన్నారు. యాదగిరిగుట్ట మండలం కేంద్రం పాత గుండ్లపల్లి లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద తాడూరి ప్రభాకర్ సతీసమేతంగా పాల్గొని శుక్రవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మాట్లాడుతూ వినాయక ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతో ఆనందాన్ని కలిగిస్తున్నాయన్నారు.ఆధ్యాత్మికతతో మానసిక,శారీరక ఉల్లాసం కలుగుతుందని చెప్పారు. యువత కలిసికట్టుగా ఉంటూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించుకోవాలని చెప్పారు.గణపతి అంటే విఘ్నాలకు అధిపతి అని ఆ వినాయకుని పూజ ఘనంగా నిర్వహించుకోవడం ద్వారా ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరుస్తాయని చెప్పారు.నియోజకవర్గంలో అనేకచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పేదలకు సంతృప్తికరమైన భోజనం అందుతుందని వివరించారు.అందరూ కలిసికట్టుగా ఉంటూ మరిన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించి నగరంలో సౌభాగ్యంగా వెలసిల్లేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## వినాయక నవరాత్రి పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

రాజాపేట సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలో యువ సంకల్ప యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నవరాత్రి ఉత్సవాల వినాయకుడి వద్ద శుక్రవారం ప్రత్యేక పూజలను ప్రభుత్వ మాజీ విప్, ఆలేరు మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి నిర్వహించారు. మండల అధ్యక్షులు సట్టు తిరుమలేశ్,పాల చైర్మన్ మండల పార్టీ సెక్రటరీ జనరల్ సంధిల భాస్కర్, మాజీ సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి,రాజపేట పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెడిదే వీరేశం, గోపగని యాదగిరి, మర్ల నాగరాజు,మేక వెంకట్‌రెడ్డి,ములుగు సోమ లింగం, జల సాధన సమితి రాజపేట మండల జేఏసీ కన్వీనర్ జశ్వంత్, దొంకెన మహేందర్,అంకటి సుదర్శన్, గుర్రం నర్సింహులు, గజ్జెల రాజు, రాములు నాయక్,లక్ష్మణ్ నాయక్,బాలకృష్ణ,వెంకటేశం యువసంకల్ప యూత్ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా యువ సంకల్ప యూత్ సభ్యులు గొంగిడి సునీతను సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

యాదగిరి గుట్ట వార్త

## స్వామివారి సేవలో హైకోర్టు జడ్జి సుద్దాల చలపతిరావు

యాదగిరిగుట్ట,సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారిని శుక్రవారం తెలంగాణ హైకోర్టు జడ్జి సుద్దాల చలపతిరావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.గర్భాలయంలో స్వయంభు నరసింహుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ముఖ మంటపంలో ఉత్సవమూర్తులకు అష్టోత్తర పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ ప్రధానఅర్చకులు కాండూరి వెంకటాచార్యులు,సురేంద్ర చార్యులు,వేద ఆశీర్వచనం చేసి స్వామివారి చిత్రపటాన్ని లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.వీరి వెంట ఆలయ చైర్మన్ నరసింహమూర్తి,డీఈవో భాస్కర్ శర్మ,జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆర్డీవో కృష్ణారెడ్డి,తాసిల్దార్ గణేష్‌నాయక్,ఆర్ఐ రామారావు,ఎస్పీఎఫ్ ఆర్ఐ శేషగిరిరావు, ఆలయ ఉపప్రధాన అర్చకులు మాధవాచార్యులు,కాండూరి శ్రీనివాసచార్యులు తదితరులు ఉన్నారు.

## పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ప్రభుత్వ విప్

ఆలేరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:



ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన ప్రముఖ కట్ల వైద్యుడు చంద్రయ్య మృతి చెందడంతో ఆయన పార్థవదేహానికి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం కరుణాకర్ రెడ్డి సతీమణి చనిపోవడంతో ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు,మాజీ ఎంపీపీ గందమాల అశోక్,నీలం వెంకట స్వామి, సాగర్ రెడ్డి,కుక్క నర్సింహులు,తుంగ కుమార్,సుంకరి విక్రమ్, పర్శి నరేష్,కాసుల భాస్కర్,బుగ్గ నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## చిత్రావతి నదిలో రాజపేట ఆర్యవైశ్యుల వినాయక నిమజ్జనం

రాజపేట, అక్టోబర్ 5,ప్రభాతవార్త:



రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం లో ఆర్యవైశ్యులు నెలకొల్పిన నవరాత్రి ఉత్సవాల గణనాథుడు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పుట్టపర్తి జిల్లా రామాపురం సమీపంలోని చిత్రావతి నదిలో నిమజ్జనం చేశారు.అనంతరం శ్రీమాన్ ఖాద్రి శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి ఆలయ క్షేత్రాన్ని దర్శించుకున్నారు.మార్త జగదీశ్వర్, సంగనూరు రాజు,బెజుగం శ్రీనివాసులు, గంగిశెట్టి రాజు, బుడమ సత్యనారాయణ, పుల్లూరు శ్రీనివాసులు, బెజుగం సంతోష్, పెద్ది సంతోష్, ఉప్పల శ్రీనివాసులు, బెజుగం శ్రీనివాసులు, ఉప్పల రమేష్ తదితరులున్నారు.

## లయన్స్ క్లబ్ తుంగతుర్తి శాఖఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం.

**తుంగతుర్తి. సెప్టెంబర్ 5. ప్రభాతవా**

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి పురస్కరించుకొని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ ఎర్ర హరికృష్ణ, రిటైర్డ్ ఉద్యోగులు కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, కాసం మల్లయ్య, తాళ్లపల్లి యాదగిరి , గుజ్జ రామచంద్రయ్య ,బండారు రామచంద్రయ్య, అబ్బయ్య, మిట్ట గడుపుల పురుషోత్తం, మహిళా ఉపాధ్యాయురాలు ఎల్లబోయిన కృష్ణవేణి, తాళ్ల పెళ్లి విజయలక్ష్మి లను లైన్స్ క్లబ్ తుంగతుర్తి శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పెన్షనర్స్ భవనంలో శుక్రవారం శాలువాలతో ఘనసన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా సభాధ్యక్షులుగా వ్యవహరించిన లైన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు తల్లాడ కేదారి మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల సేవలు వెలకట్ట లేనివని అన్నారు విద్యార్థులు విద్యలో రాణించాలన్న ఉన్నతమైన ఉద్యోగాలు పొందాలన్నా సన్మార్గంలో పయనించాలన్న ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, సమాజంలో ఎన్ని వృత్తులు ఉన్న అన్ని వృత్తుల వారికి విద్య నేర్పేదే ఉపాధ్యాయ వృత్తి అని అన్నారు . ప్రస్తుత ,పదవీ విరమణ పొందిన గురువులకు సన్మానం చేసుకోవడం మనందరి అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి లైన్స్ క్లబ్ కోశాధికారి గుండగాని రాము లైన్స్ క్లబ్ సభ్యులు ఒరుగంటి సుభాష్ ,పులుసు వెంకటనారాయణ , గిరి టైలర్స్, వీరబోయిన రాముల యాదవ్, ఎనగందుల శ్రీను, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఈగ నాగన్న, జిల్లా ఉపాధ్యక్షులు బండారు దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఐకేపీ వి ఓ ఏ లకు కనీస వేతనం 20,000 ఇవ్వాలి

### జిల్లా గౌరవ అధ్యక్షులు వెంపటి. గురూజీ

**సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:**

స్థానిక రైస్ మిల్లర్స్ భవన్ లో ఐకెపి వి ఓ ఏ. జిల్లా భాద్యతల సమావేశం యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కన్నం. శారద అధ్యక్షతన జరిగింది ఈ సమావేశం కు ముఖ్య అతిథిగా గురూజీ హాజరు అయినారు. జిల్లా లో వృద్ధులకు పొదుపు సంఘాలు, పెట్టాలని, కిషోర బాలికల కు సంఘాలు పెట్టాలని అధికారులు వత్తిడి చేయడం వృద్ధులు మేము వృద్ధాప్యం లో ఉన్నాము, వృద్ధాప్య పెన్షన్ కి వెళ్లి తీసుకునే ఓపిక సరిపోవడం లేదని మాకు పొదుపు సంఘం అవసరం లేదని చాలా మంది సీనియర్ సిటిజన్స్ ముందుకు రావడం లేదని అన్నారు. కాలేజీ, హాస్టల్ లో ఉన్న కిషోర బాలికల పరిస్థితి కూడ అదే పరిస్థితి అని అన్నారు.క్షేత్ర స్థాయి లో పని చేసే వి ఓ ఏ ల కష్ట సుఖాలు అధికారులు పట్టించు కోవడం లేదని లేదని అన్నారు. శ్రీనిధి 100!! పర్సెంట్ రికవరీ కోసం శ్రీనిధి అధికారులే సంఘాల అమోంట్ అడ్జెస్ట్ చేసి శ్రీనిధి అమోంట్ బకాయిలు లేకుండా రాష్ట్ర స్థాయి అధికారులకు చూపించు కున్నారని తద్వారా సమస్యలు వస్తున్నాయని అన్నారు. మునగాల మండల కేంద్రం లో నిరుపేద వి ఓ ఏ కన్నంబా కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ గారు జోక్యం చేసుకొని రాజకీయ లకు అతీతంగా ఇల్లు మంజూరు చేయాలని అన్నారు. 3900/ రూపాయలకు ఇంటి సరుకులు కూడ రావని, అతి తక్కువ జీతం తో కుటుంబం ను వి ఓ ఏ లు ఎలా పోషించు కుంటారని అన్నారు.మహిళల ఆర్థిక స్వావలంబనకు కృషి చేస్తున్న వి ఓ ఏ లకు ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీస వేతనం 20,000/ వేలు ఇవ్వాలి, ఉద్యోగ భద్ర కల్పించాలని, పని భారం తగ్గించాలని అధికారుల వేధింపులు ఆపాలని అన్నారు.ఈ సమావేశం లో.జిల్లా నాయకులు నర్సింగ్ నాయక్, నాగేంద్రమ్మ, మంజుల, అనిత శైలజ, రామయ్య,సత్తయ్య, మల్లేష్, లాల్ సాహెబ్, ఇందిర, రమణ, సునీత, సరోజ, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.



## అట్టహాసంగా వైభవో పేతంగా వినాయక నిమజ్జనాలు

### తుంగతుర్తి మండల కేంద్రంలో ప్రారంభం

### గణపతి బొప్పా మోరియా జై బోలో గణేష్ మహారాజ్ కి జై అని మార్మోగిన గ్రామాలు

**తుంగతుర్తి. సెప్టెంబర్ 5. ప్రభాతవా**

నవరాత్రులు పూజలందుకున్న గణనాధులు శుక్రవారం నాడు నిమజ్జనానికి బయలుదేరారు. గణపతి బొప్పా మోరియా, జై బోలో గణేష్ మహారాజ్ కి అనే నినాదాలు సర్వత్ర మిన్నంటాయి. మేళ తాళాలతో డప్పు వాయిద్యాలతో కోలాటాలతో ఆటలతో ,పాటలతో గణనాధులను తుంగతుర్తి మండలం కేంద్రం తో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలోని పెద్ద





పెద్ద చెరువుల వద్ద నిమజ్జనానికి తీసుకువెళ్లారు 9 రోజులు నవరాత్రుల కార్యక్రమాలు ఒక ఎత్తు అయితే నిమజ్జన కార్యక్రమం ఒక ఎత్తుగా ఉంటుంది. ఉదయం నుండి పూజలు చేసి అన్నదానాలు ప్రసాదాలు పంపిణీ చేసి వాహనాలను వివిధ రకాల పూలతో, కొబ్బరి మట్టలు, అరటి బోధలతో అలంకరించి ముందుగా కోలాటం వాయిద్యాలు నృత్యాలతో గణనాథుని వాహనాలలో ఊరేగిస్తూ చెరువుల వద్దకు తీసుకెళ్లి నిమజ్జనం చేయడం ప్రతి సంవత్సరం ఆనవాయితీ .ఈ ఏడాది కూడా అదే కొనసాగుతోంది తుంగతుర్తి మండలంలో దజన్ల కొద్ది గణనాధులు గ్రామాలలో కొలువై ఉన్నారు. అందరూ ఈ రోజే నిమజ్జనం కార్యక్రమం చేపట్టడంతో గ్రామాలన్నీ కోలాహలంగా మారాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. పోలీసులు నిమజ్జన ప్రాంతంలో బందోబస్తు నిర్వహిస్తున్నారు .పిల్లలు పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలోని పెద్ద చెరువు పల్లె చెరువు లలో ఏనిమజ్జన కార్యక్రమం కొనసాగుతోంది. సాయంత్రం నుండి రాత్రి వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని నిర్వాహకులు చెబుతున్నారు. ఏది ఏమైనా నేటితో గణపతి నవరాత్రులు ముగియడంతో గణపతి విగ్రహాలు నిమజ్జనం కావడం తో వినాయక నవరాత్రులు ముగిసినట్లు భావించాలి.

## సూర్యాపేటలో ఘనంగా గణేష్ నిమజ్జనం శోభా యాత్ర

**సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:**

స్థానిక పూలసెంటర్ వద్ద శ్రీ వేదాంత భజన మందిరం 74 వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన తొలి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి శోభ యాత్ర ప్రారంభించిన మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి.. ఈ సందర్భంగా వేదాంత బదిలి మండలం వినాయకుని లడ్డూ వేలంపాటలు నిర్వహించారు వారికి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు తొలి గణపతి విగ్రహం కొలువుదీరిన వాహనాన్ని స్వయంగా నడిపి శోభయాత్రను ఉత్సాహంగా కొనసాగించిన జగదీష్ రెడ్డి.. శోభాయాత్రలో తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి, బడుగుల లింగయ్య యాదవ్, జుట్టు కొండ సత్యనారాయణ, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, భానుపురి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మాజీ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...



## జాజిరెడ్డిగూడెం గ్రామంలో ఇసుక ట్రాక్టర్ల దారి మళ్లించి, రోడ్ల మరమ్మతులు చేపట్టాలిని నిరసన

**జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్ 05:(ప్రభాత వార్త)**

జాజిరెడ్డిగూడెం గ్రామంలో కాకుండా ఇసుక ట్రాక్టర్ల ను దారి మళ్లించి, రోడ్ల నిర్మాణం చేపట్టాలిని గుంతలు పడిన రోడ్ల దగ్గర గ్రామస్తులతో కలిసి వివిధ పార్టీల నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో నుండి ఇసుక ట్రాక్టర్లు నడవడం మూలంగా ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.ఫస్ట్ వార్డు లోని హాస్టల్ వద్ద ఉన్న సీసీ రోడ్డు, వడ్డెర కాలనీ నుండి తుంగగూడెం రోడ్డు మొత్తం గుంటల మాయమై సైకిలు మోటార్ సైకిళ్ల వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ గారు, తుంగతుర్తి శాసనసభ్యులు, ఎంపీడీవో గారు, టీఠీవీ గారు చొరవ తీసుకొని జాజిరెడ్డిగూడెం గ్రామంలో నుండి కాకుండా వేరే దారి నుండి ఇసుక ట్రాక్టర్లు నడిపించి జాజిరెడ్డిగూడెంలో గుంటలు పడ్డ సిసి రోడ్లని, వడ్డెర కాలనీ నుండి తుంగగూడెం వరకు రోడ్డుని నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడి యస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెబోయిన కిరణ్, బి.ఆర్.స్. పార్టీ మండల యూత్ కార్యదర్శి కుంభం నాగరాజు, యూత్ నాయకులు మొగలబోయిన శేఖర్, బండారి నవీన్, బాదిని రాజు, నిమ్మల సందీప్, రాంప్రసాద్, ఉపేందర్, నరేష్ పాల్గొన్నారు



## సూర్యనారాయణ స్వామి క్షేత్రంలో గణేష్ మహారాజ్ నిమజ్జనం.....

**జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్ 05:(ప్రభాత వార్త )**

జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురం గ్రామంలోని అఖండ జ్యోతి స్వరూప శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో ప్రతిష్టించిన వినాయకుని నిమజ్జనం అంగరంగ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకులరాపు రజిత, గణపురం నరేష్, లక్ష్మయ్య, యాదగిరి, ఆలయ అర్చకులు బ్రీ పాండే మరియు భక్తులు పాల్గొన్నారు.



## ఘనంగా గణనాథుని శోభాయాత్ర .

**నూతనకల్...సెప్టెంబర్ 05. ప్రభాత వార్త...**

గణనాథుడు నవరాత్రులు భక్తుల నుండి విశేష పూజలు అందుకున్న గణనాథుని శోభాయాత్ర మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో శుక్రవారం శోభాయమానంగా సాగింది. ఈ సందర్భంగా భక్తులు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీలు విగ్రహ దాతలను సన్మానించారు. బ్యాండ్ వాయిద్యాలు నడుమ మహిళలు యువత చిన్నారులు నృత్యాలు చేస్తూ రంగులు చల్లుకుంటూ బాణ సంచాలు కాలుస్తూ ప్రధాన వీధుల గుండా గణనాధుల శోభాయాత్ర కొనసాగింది. అనంతరం స్థానిక చెరువులలో నిమజ్జనం చేశారు. గణనాధుల శోభాయాత్ర సందర్భంగా గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించినట్లు ఎస్సై నాగరాజ్ తెలిపారు



# బొజ్జ గణపయ్యకు మహానివేదన... 108 నైవేద్యాలు

నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 5

హిందువులంతా ఐక్యంగా ఒకచోట చేరి సంబరాలు నిర్వహించుకోవాలనే మహా సంకల్పంతో స్వాతంత్రోద్యమ సమయంలో నాయకులు ప్రారంభించిన శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల స్ఫూర్తిని చాటుతూ నార్కెట్పల్లి మండలం ఆర్యవైశ్యులంతా ఒకే చోట స్థానిక వాసవి భవన్లో వినాయకున్ని ఏర్పాటు చేసి ఒకే దగ్గర పూజలు నిర్వహిస్తూ వారి ఐకమత్యాన్ని చాటుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. నార్కెట్పల్లి మండల, పట్టణ ఆర్యవైశ్య మహాసభల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ప్రతిరోజు ఉదయం సాయంత్రం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ, పారాయణాలు భజనలు చేస్తూ గణపతి అనుగ్రహాన్ని కోరుతూ



ఆర్యవైశ్యులంతా పాల్గొంటున్నారు. గురువారం 9వ రోజు సందర్భంగా సాయంకాల పూజ సమయంలో గ్రామ అర్చకులు గుండె వ్రాడి జానకి రామ శర్మ అర్చకత్వంలో ఆర్యవైశ్య మహిళలంతా కలిసి 108 రకాల ప్రసాదాలను మహాగణపతికి మహా నివేదన చేసి మంగళ హారతులు అందించి ఆర్యవైశ్యులందరిని, మండల ప్రజలందరినీ చల్లగా చూడాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక వైశ్యులు, వర్తకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రతిరోజు భక్తులకు అల్పాహారాన్ని ఏర్పాటు చేస్తూ ఉన్న సమయం అంతా భగవంతునిపైనే ఉంచి కుటుంబ సభ్యులంతా ఇక్కడే ఒకరితో ఒకరు కలిసి ఆహ్లాదంగా గడిపేందుకు వీలుగా వసతి కల్పించారు. ప్రతిరోజు మహిళలంతా వినూత్నంగా స్వామి వారికి నివేదనలు హారతులు అందజేస్తూ తమ భక్తిని చాటుకుంటున్నారు. ప్రతిరోజు ఉదయం లక్ష్మీ విష్ణు గణపతి సహస్రనామాలు పారాయణలతో, భజనలతో పూజలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ మండల పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, ఆర్యవైశ్య నాయకులు, వర్తకులు, వ్యాపారులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిమజ్జనానికి సర్వం సిద్ధం.... ఎన్నో ఏళ్ల కల నెరవేరిన వేళ

నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 5

ఎన్నో ఏళ్లుగా నార్కెట్పల్లి పెద్ద చెరువులో సరిపడా నీళ్లు ఉండకపోవడం వల్ల మండలంలో ఏర్పాటు చేసే వినాయకుల నిమజ్జనాలను చుట్టుపక్కల ఏర్పాటు చేసే కాలువల చెరువుల వద్ద ఏర్పాటు చేసే నిమజ్జనం కేంద్రాల వద్దనే చేసేవారు. గత పాలకులు బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుని పూర్తి చేయకపోవడంతో ఏర్పడిన ఈ స్థితిని నూతనంగా వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో కోమటిరెడ్డి ఆశయాలను నెరవేర్చడం కొరకు స్థానిక నాయకులు కృషితో బ్రాహ్మణ వెల్లముల ప్రాజెక్టు పూర్తి చేసి అనంతరం అక్కడినుండి నార్కెట్పల్లి పెద్ద చెరువుకు నీళ్లు రావడంతో నార్కెట్పల్లి పెద్ద చెరువు పూర్తిగా నిండి జలకలతో కలకలాడుతోంది. దీంతో మండల ప్రజల ఎన్నో ఏళ్ల కల గా నిలిచిన గ్రామ పెద్ద చెరువులో వినాయక నిమజ్జనం ఏర్పాట్లు



ఊపందుకున్నాయి. మండలంలో మరియు చుట్టుపక్కల గ్రామాలలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాలను నార్కెట్పల్లి చెరువులోనే నిమజ్జనం చేయడానికి ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు నార్కట్పల్లి మాజీ ఎంపీటీసీ పాశం శ్రీనివాసరెడ్డి పూనుకొని వినాయకుడు నిమర్జనం కార్యక్రమాలు కొరకు ఏర్పాట్లను స్వయంగా దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. కాలువలను శుద్ధి చేసి చెరువులో నీరు పారే విధంగా కృషి చేయడంతో పాటు నిమర్జనానికి అవసరమైన క్రేన్లను కూడా అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేయడం పట్ల చుట్టుపక్కల గ్రామ ప్రజలు హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు. నేడు జరిగే నిమజ్జన కార్యక్రమంలో నార్కెట్పల్లి పెద్ద చెరువులోనే నిమజ్జనం చేయాలని, వివిధ వినాయక నవరాత్రి ఉత్సవాల కమిటీ సభ్యులను కోరారు. నార్కట్పల్లి పట్టణ శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి చెరువులో కాశీ గూడెం సైడు శ్రీ గణేష్ నవరాత్రుల నిమజ్జనానికి కార్యక్రమానికి కావలసిన ఘాట్ ని లైటింగ్ సౌకర్యం, క్రేన్ సౌకర్యం కల్పించడం జరిగింది. ఏర్పాట్లను ఆయనమాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బ్రహ్మణపురం సత్యనారాయణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటాచారి తదితరులతో కలిసి పర్యవేక్షించారు. ఇట్టి అవకాశాన్ని మండల గణేష్ ఉత్సవాల కమిటీ సభ్యులు వినియోగించుకొని జాగ్రత్తగా నిమజ్జనం చేయవలసిందిగా కోరారు.

## గణనాధుని సన్నిధిలో ప్రత్యేక పూజలు

నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 5

నార్కెట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ పట్టణంలోని 13వ వార్డులో శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహింపబడుతున్నాయి. ప్రత్యేక అలంకరణతో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గురువారం 9వ రోజు పూజా కార్యక్రమాలలో స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ వార్డు సభ్యులు మట్టిపల్లి శ్రీనివాస్ పావని ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాలలో భాగంగా మాజీ ఎంపీటీసీ పాశం శ్రీనివాస్ రెడ్డి, నార్కెట్పల్లి శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నందుకు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులు వారిని శాలువాలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా మట్టిపల్లి శ్రీనివాస్ పావనిల ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, దూదిమెట్ల సత్తయ్య యాదవ్, పుల్లెంల అచ్చాలు, జేరిపోతుల భరత్, దూదిమెట్ల స్రవంతి వెంకన్న, వేముల నరసింహ, పుల్లెంల శ్రీను, దావేపల్లి రవి, దోసపాటి కోటయ్య, వెంకట్ రెడ్డి పావని, నరసింహ చారి, మట్టి పల్లి లక్ష్మయ్య, సోమచ్చు, స్నేహ మిత్ర యూత్ సభ్యులు, వార్డ్ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వినాయక శోభాయాత్ర

నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 5

అంకితభావంతో, గ్రామ ప్రజల సంపూర్ణ సహకారంతో మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన మహాగణపతి శోభాయాత్ర ఘనంగా సాగింది. అన్నివర్గాల ప్రజలు ఒక చోట చేరి, గణపయ్య ఆశీస్సులు పొందుతూ ఐకమత్యం – సోదరభావం ప్రదర్శించడం ఈ శోభాయాత్ర యొక్క ప్రత్యేకత. ప్రతీ ఒక్కరికి ఆనందం పంచేలా ఈ శోభాయాత్ర సాగింది. గ్రామ యువకులంతా కలిసికట్టుగా భక్తి భావంతో శోభాయాత్రలో పాల్గొని వినాయకుడికి వీడ్కోలు పలికారు.

## రమేష్ కు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

నల్లగొండ, ప్రభాతవార్త, సెప్టెంబరు 5 :

మోడల్ స్కూల్ తిప్పర్తిలో తెలుగు ఉపాధ్యాయుడుగా పనిజేస్తున్న మేకల రమేష్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ్యుడుగా ఎంపికయ్యారు. శుక్రవారం నల్లగొండలోని చిన్న వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. గతంలో ఆయన సంగారెడ్డి జిల్లా మోర్గి ఆదర్శ పాఠశాలలో తాత్కాలిక ప్రిన్సిపాల్ గా దశాబ్ద కాలం పాటు సేవలందించాడు. ఆయన సేవలకు గాను ఆయన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక కావడంపై మోడల్ స్కూల్ తిప్పర్తి ప్రిన్సిపాల్ అపర్ణ, గోగుల శ్రీనివాస్, సహచర ఉపాధ్యాయులు, శీలం భద్రయ్య, తదితరులు అభినందించారు.

## ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు,

నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 5



పార్వతి తనయ విఘ్న వినాయక గణనాధుని నవరాత్రి ఉత్సవాలు మండల మంతట వివిధ గ్రామాలలో ఘనంగా నిర్వహిస్తున్నారు ఉత్సవాలలో భాగంగా మండలంలోని మాండ్ర గ్రామంలో నెలకొల్పిన వినాయక మండపంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు ఉత్తరపల్లి నరసింహాచార్యులు ఘనంగా గణపతి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో విగ్రహదాత యాళ్ళ జలంధర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు, మాజీ సర్పంచ్ సౌమ్య రమేష్, గురిజ రాజేశ్వరి రాములు, యాట రాణమ్మవెంకన్న, కట్టగూర్ కేశయ్య రాములు, బ్రహ్మణపురం రాజు, శివ, బట్టు క్రిష్ణయ్య, అలుదాస్ సురేష్, మహేష్, దొండ అంజయ్య, యాట క్రిష్ణయ్య, సద్దల లింగయ్య, నర్సింహ్మ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## వాసుదేవ్‌కు ఘన నివాళి



చిట్యాల రూరల్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :

చిట్యాల మండలం బోయగుబ్బ గ్రామానికి చెందిన ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ హైదరాబాద్ నగర మాజీ కార్యదర్శి గురిజ వాసుదేవ్ 18వ వర్ధంతిని డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని వాసుదేవ్ స్మారక స్థూపం వద్ద డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్, పలువురు నాయకులు నివాళులర్పించారు. విద్యార్థి, యువజన సమస్యలపై పోరాటం చేసిన వాసుదేవ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విద్య, ఉపాధి సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని అన్నారు. విద్యార్థి ఉద్యమ నాయకుడిగా వాసుదేవ్ చేసిన సేవలు చిరస్మరణీయమని, యువతను చైతన్యవంతం చేయడంలో ఆయన చూపిన తపనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి కిరణ్, మండల ఉపాధ్యక్షులు కోనేటి శివకుమార్, ప్రజా సంఘాల నాయకులు రూపాని ఇద్దయ్య, కోనేటి రాములు, లోడే విష్ణుమూర్తి, శిరస్సు హనుమయ్య, ఈరమళ్ళ సత్తయ్య, బొద్దు నరసింహ, మామిడి గణేష్, రూపాని యాదయ్య, నకిరేకంటి గణేష్, మామిళ్ల వెంకటయ్య, సూర్య, చందు, వంశీ, అక్షయ్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## రూ.80వేలు పలికిన లంబోధరుడి లడ్డూ



చిట్యాల రూరల్, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త :

గణేష్ నవరాత్రోత్సవాలలో భాగంగా చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలోని శ్రీనగర్ కాలనీలో నెలకొల్పి తొమ్మిది రోజులుగా పూజలందుకొన్న లంబోదరుడి చేతిలోని లడ్డూ ప్రసాదంకు శుక్రవారం వేలం పాట నిర్వహించారు. ఈపాటలో ఆగ్రామానికి చెందిన గురిజ లింగస్వామి గౌడ్ మాధవి దంపతులు రూ. 80,016 లకు పాడి దక్కించుకున్నారు. ఈసందర్భంగా కమిటీ సభ్యులు వారికి శాలువా కప్పి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం గణనాథుడి శోభాయాత్ర నిర్వహించి, నిమర్జనం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కాలనీవాసులు, మహిళలు, యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

చిట్యాల సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

పట్టణానికి చెందిన వ్యాపారి చిలుకూరి ప్రసాద్ సతీమణి భద్రమ్మ అనారోగ్యం కారణంగా (70) మృతి చెందడంపట్ల సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలతో కలిసి భద్రమ్మ మృతదేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె భర్త ప్రసాద్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపి, ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసాద్ వ్యాపారి కాగా, భార్య భద్రమ్మ చిట్యాల చేనేత సహకార సంఘం లో ఐదు సంవత్సరాల పాటు డైరెక్టర్ గా పని చేశారని గుర్తు చేశారు. బొబ్బిలి సుధాకర్ రెడ్డి, శీలా రాజయ్య, చెరుపల్లి రామచంద్రం, గుడిసె లక్ష్మీ నారాయణ, వివిధ ప్రజా సంఘాల నాయకులు కుకుడాల గోవర్ధన్, గంజి వెంకటేశం, గుండెబోయిన సైదులు, జంపాల వెంకన్న, చెరుపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పితృవియోగ బాధలో ఉన్న మిత్రున్ని పరామర్శించిన మాజీ జడ్. పి. టి. సి.

*జాజిరెడ్డీగూడెం సెప్టెంబర్ 05:(ప్రభాత వార్త )*



జాజిరెడ్డీగూడెం మండలం కాసర్లపహాడ్ గ్రామంలో బి. ఆర్. స్. జిల్లా నాయకులు మాజీ జడ్. పి టీ సి ధావుల వీరప్రసాద్ యాదవ్ మిత్రులు చిగుర్ల సుదీర్, సురేష్ గార్ల తండ్రి సత్తయ్య అనారోగ్యంతో మరణించగా ఆయన పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ స్ నాయకులు రవీందర్, బింగి సాయి, మధు తదితరులు పాల్గొన్నారు.

## నాన్న గారి జ్ఞాపకర్థం అర్వపల్లి గణేష్ మండపాల దగ్గర పులిహోర పంపిణి

*జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్ 05:(ప్రభాత వార్త )*

జాజిరెడ్డిగూడెం మండల అర్వపల్లి గ్రామంలో జిల్లా ముదిరాజ్ సంఘ నాయకులు లింగంపల్లి సైదులు గారు తన నాన్న గారి జ్ఞాపకర్థం వివిధ



మండపాల వద్ద భక్తులకు పులిహోర ప్రసాదాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా గణేష్ కమిటీల అధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాయిని యాగనందం, భైరబోయిన సైదులు, కనుకు మల్లేష్, మల్లెబోయిన యాదగిరి, వెంకన్న, సైదులు, సాయి, అరిగే నాగరాజు, కట్ల రవి, రాజు, అంకిరెడ్డి శ్రీను, అంజి కుంభం సతీష్, నరేష్, కట్టెల రాము, తూటిపెల్లి మల్లేష్, రాజబోయిన శ్రీనాద్, సాయినాథ్, రాజేష్, శివ, మహేష్ మరియు భక్తులు పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో గణనాథుడికి వీడ్కోలు

*మోతె.. సెప్టెంబర్ 5 ప్రభాతవార్త..*

మోతె మండలంలోని పలు గ్రామాల్లో గణనాథుడికి భక్తిశ్రద్ధలతో ఘనంగా వీడ్కోలు పలికారు. శుక్రవారం నిర్వహించిన వినాయక నవరాత్రి



ఉత్సవాలు ఉత్సాహభరితంగా ముగిశాయి. గ్రామాల వారీగా భక్తులు ఊరేగింపులు, మేళాలు, నినాదాలతో గణనాథుని విగ్రహాలను స్థానిక చెరువులలో నిమజ్జనం చేశారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. గణనాథుని దయ, కరుణలు లభించాలని భక్తులు ప్రార్థించారు. డప్పులు, కోలాటాలతో ఊరేగింపులు సందడి నింపగా, గ్రామస్తులు సమష్టిగా కలిసి పండుగను ముగించారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

*మోతె, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త..*

మండల కేంద్రంలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల చైర్మన్ ఇండ్ల ధనమూర్తి, కరస్పాండెంట్ గుండ్లపల్లి నాగేశ్వరరావు, డైరెక్టర్ ఇండ్ల అనిల్ ఉపాధ్యాయులను సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పాఠశాల పుస్తకాలకే పరిమితం కాకుండా, తల్లిదండ్రులు, గురువులను పూజించాలన్నారు. నైతిక విలువలతో పెరుగుతున్న తరమే దేశ భవిష్యత్తును బలపరుస్తుందని పేర్కొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు

## తిరుమలగిరిలో అయ్యప్ప దేవాలయం నిర్మాణ సంకల్ప పూజ.

*తిరుమలగిరి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండల కేంద్రంలో అయ్యప్ప దేవాలయం నిర్మాణం కొరకు శ్రీ ధర్మశాస్త్ర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు సంకల్ప పూజలు శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి స్థానిక పూజారి కిరణ్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అయ్యప్ప స్వాములు నిర్వహించారు ఈ కార్యక్రమంలో శ్రీ ధర్మశాస్త్ర



చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎల్సోజు నరేష్ మాట్లాడుతూ అయ్యప్ప దేవాలయం నిర్మాణం కోసం భూదాతలుగా కీర్తిశేషులు వీరవిల్లి వీర సోమయ్య కుమారులు రంగయ్య భద్రయ్యలు ముందుకొచ్చి వారు 13 50 గజాల భూమిని శ్రీ ధర్మశాస్త్ర చారిటబుల్ ట్రస్ట్ కు విరాళంగా విచారని దీనికి అన్ని విధాలుగా మణికంఠ సహకరించారని ఆయన తెలిపారు సహకరించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ గుడి నిర్మాణానికి దాతలు సహకరించాలని అదేవిధంగా అందరి సహాయ సహకారాలతో ముందుకెళ్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో తొర్రూర్ గురుస్వామి కృపాకర్ మరియు ఏబీవీపీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ముత్యంరాజు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సంకపల్లి కొండల్ రెడ్డి మండల నాయకులు రవీందర్ రెడ్డి బిజెపి అధికార ప్రతినిధి వై దీన్ దయాల్ కిరాణం అసోసియేషన్ అధ్యక్షులు గుండా భాస్కర్ రాజు శ్రీ ధర్మశాస్త్ర చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చల్ల యాకుబ్ రెడ్డి కోశాధికారి సురుగురు శ్రీనివాస్ సభ్యులు కట్కూరి ఉపేందర్ శ్రీరామ రవి శ్యామ్ శెట్టి శ్యామ్ కుమార్ వీరవెల్లి మణికంఠ గురుస్వాములు కంచర్ల శేఖర్ బేతోజు భాస్కర్ కడెం ఉపేందర్ ఈశ్వర్ కంబాల రాములు అశోక్ అయ్యప్ప భక్తులు పూర్వ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## జిఎస్టి తగ్గింపు నిర్ణయం హర్షనీయం.

*తుంగతుర్తి. సెప్టెంబర్ 5. ప్రభాతవ*

కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపు నిర్ణయం హర్షనీయం అనిబిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకున్నటువంటి జిఎస్టి తగ్గింపు నిర్ణయంతో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని నిత్యవసర వస్తువులు ధరలు పేద ప్రజలకు అందుబాటులో ఉంటాయని ఇది పేదలకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు . జీఎస్టీ గురించి తప్పుడు ప్రచారాలు చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు తగ్గింపుతో రాష్ట్రాల ఆదాయం కోల్పోతుందని విమర్శిస్తున్నారని కానీ పేదవారికి ధరలు అందుబాటులో ఉంటాయని ఆలోచించలేకపోతున్నారన్నారు. జీఎస్టీ తగ్గింపు ద్వారా మోడీ ప్రజలకు దసరా దీపావళి కానుక అందించారన్నారు.

## గురువును సన్మానించిన శిష్యులు

*మద్దిరాల/సెప్టెంబర్05: ప్రభాత వార్త:*

మండలం పరిధిలోని గోరంట్ల గ్రామంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తన గురువు బందు కృష్ణయ్య కు శిష్యులు మల్లారెడ్డి, శేరి చంద్రారెడ్డి గురువుకు పాదాభివందనం చేసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితానికి సరైన మార్గం నిర్దేశం చూపే మహా



న ొ ం బ . ా వ ్ర ల ే గ ు ర ు వ ు ల ని అ న్నా ర ు . భవిష్యత్తు తరాల తలరాతలను మార్చు తున్న ఉపాధ్యాయులు అందరికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.




## తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరమ్ తరుపున గురుపుజోత్సవ శుభాకాంక్షలు..

*జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్ 05:*

రాష్ట్రంలోని ప్రైవేట్ మరియు ప్రభుత్వ విద్య సంస్థలలో గల ఉపాధ్యయుని, ఉపాధ్యాయ లోకమునకు తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరమ్ తరుపున సూర్యాపేట జిల్లా అధ్యక్షులు వీరబోయిన వెంకట్ యాదవ్ గారు అర్వపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో టీచర్స్ డే శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఇప్పటికైనా ప్రైవేట్ స్కూల్ టీచర్స్ యొక్క శ్రమని గుర్తించి దానికి తగిన గౌరవ వేతనం, ప్రభుత్వ టీచర్స్ కీ వర్తించే అన్నీ సదుపాయాలు వర్తింపజేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్, అరుణ, అలీ, స్వప్న, స్రవంతి పాల్గొన్నారు.

## టిపిటిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో జరిగే సన్మాన సభను విజయవంతం చేయాలి

*సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:*

టిపిటిఎల్ఫ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని స్థానిక హైటెక్ బస్టాండు వెనుక యుటిఎఫ్ కార్యాలయంలో నేడు జరిగే జిల్లాస్థాయి ప్రైవేట్ టీచర్స లెక్చరర్స్ గౌరవ సన్మాన సభ ను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు జె,



నరసింహారావు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం స్థానిక జీవి వివేకవాణి పాఠశాలలో కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో 20 నుంచి 40 సంవత్సరాలుగా అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి గౌరవ సన్మానం చేయడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయుల సేవలను స్మరించుకోవడం, వారిని సత్కరించడం సమాజం బాధ్యత అని ఆయన అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నరసింహారావు కోరారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎల్ఎఫ్ జిల్లా నాయకులు ఎస్, నరసయ్య, సంతోష్. విజయలక్ష్మి, నారయణ వాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## యూరియా కోసం రైతుల నిరీక్ష

*మోతె, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త...*

మోతె మండలంలోని సిరికొండ సొసైటీ, సర్వారం సొసైటీ పరిధిలోని మామిళ్ల కేంద్రాల కు యూరియా వస్తుందన్న సమాచారంతో శుక్రవారం ఉదయం నుంచే వందలాది మంది రైతులు యూరియా కోసం క్యూల్లో నిలబడ్డారు. మండుతున్న ఎండలకూ లెక్కచేయకుండా గంటల తరబడి నిరీక్షి ంచారు. యూరియా సక్రమంగా అందడం లేదంటూ సొసైటీ



కేంద్రం వద్ద రైతులు ఆందోళన దిగారు. దీంతో పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకున్నారు. పోలీస్ పహారా లో ఒక్కో రైతుకి ఒక్క బస్తా చొప్పున పంపిణీ జరగగా, సరిపడా నిల్వలు లేక అనేకమంది ఖాళీ చేతులే వెనుదిరగాల్సి వచ్చింది. సిరికొండ సొసైటీకి 222 బస్తాలు, మామిళ్ల గూడెం కేంద్రానికి 222 బస్తాలు మాత్రమే వచ్చాయని అధికారులు తెలిపారు. యూరియా కొరత కారణంగా పంటలు ఎండిపోతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే అదనపు నిల్వలు అందించాలని కర్షకులు కోరుతున్నారు.

## ఉపాధ్యయులకు గురుపుజోత్ష్నవ సందర్బంగా కుటుంబ సభ్యుల సన్మానం

*జాజిరెడ్డిగూడెం సెప్టెంబర్ 05:(ప్రభాత వార్త )*

అర్వపల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యయులు తిరుపతి శ్రీనివాసులు మరియు కోమరి అశోక్ ఉపాధ్యాదినోత్సవ సందర్బంగా వారి



కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా వారు పిల్లలను క్రమశిక్షణ తో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు ఈ కార్యక్రమలో గోపాల్, రమేష్, వసంత, కవిత, పుష్పలత, సుమలత, నవ్య మరియు పిల్లలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కొందరికే పదవియోగం... ఎట్టకేలకు ఉత్తర్వులు జారీ




నిబంధనలను విస్మరించిన చైర్మన్ల కు జలక్
ఉమ్మడి జిల్లాలో 27 సహకార సంఘాల చైర్మన్ లకు తప్పని పదవి గండం
ప్రత్యేక అధికారులతోనే కొన్ని సంఘాల నిర్వహణ
డీసీఓలకే విశేష అధికారాలు అప్పగిస్తూ ఉత్తర్వులు
జారీపర్సన్ ఇంచార్జిల పొడిగింపు పై తొలగిన ఉత్కంఠ
రాత్రి పొద్దుపోయే వరకు గోప్యత

**భువనగిరి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** రాష్ట్ర సహకార రంగంలో మరోసారి కలకలం రేపేలా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కేవలం కొంతమంది చైర్మన్లకు మాత్రమే కొనసాగింపు కల్పిస్తూ, మిగతా సహకార సంఘాల చైర్మన్ల పదవులను నిలిపి వేసేలా ఉత్తర్వులు జారీ చేసింది.ఉత్కంఠకు తెరదించిన ప్రభుత్వంగత 15 రోజులుగా సహకార సంఘాల పర్సన్ ఇంచార్జి కమిటీల పదవి పొడిగింపు పై నెలకొన్న ఉత్కంఠతకు తెర దించుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో కొనసాగుతున్న 27 సహకార సంఘాల చైర్మన్లకు తప్పనిసరి పదవి గండం ఏర్పడింది .ఇందులో నల్గొండ జిల్లాలో 19, సూర్యాపేట జిల్లాలో 4,యాదాద్రి భువనగిరి జిల్లాలో 4 సహకార సంఘాల పర్సన్ ఇంచార్జి కమిటీలకు పదవి గండం ఏర్పడింది.వాస్తవంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో 107 సహకార సంఘాల చైర్మన్ల కు గతంలో పర్సన్ ఇంచార్జ్ కమిటీల పదవి పొడిగింపు కు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది .యాదాద్రి జిల్లాలో 21,సూర్యాపేట జిల్లాలో 48 ,నల్గొండ జిల్లాలో 43 సహకార సంఘాలు ప్రస్తుతం కొనసాగు తున్నాయి. ఇదిలా ఉంటే సహకార చట్టం నిబంధనలను తుంగలో తొక్కి నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న సహకార సంఘాల చిట్టాను జిల్లా సహకార శాఖ అధికారులు రాష్ట్ర సహకార శాఖ కమిషనర్ కు పూర్తిస్థాయి నివేదికలను పంపడంతో కొంతమందికి పదవి గండం ఏర్పడింది .ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు బుధవారం మధ్యాహ్నం జిల్లా సహకార శాఖ అధికారులకు అందినప్పటికీ అర్ధరాత్రి వరకు వివరాలు వెల్లడించడానికి గోప్యతపాటించారు . లక్షలాది రూపాయల అభివృద్ధి పనులను సహకార చట్టం బైలాలకు విరుద్ధంగా తమ పేరిటనే కాంట్రాక్టు పనుల తీర్మానాలు చేసుకొని తప్పుడు బిల్లులు సృష్టించి నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని కొంతమంది చైర్మన్లపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపిన డీసీఓ అధికారులు క్షేత్రస్థాయి నివేదికలను రాష్ట్ర స్థాయి అధికారులకు పంపడంతో క్షేత్రస్థాయి నివేదికలను క్షుణ్ణంగా పరిశీలించి అటువంటి పాలకవర్గ సభ్యులకు మరో మారు పదవి పొడగించకుండా నిర్ణయం తీసుకోవాలంటూ విశేష అధికారాలను జిల్లా సహకార అధికారులకు అప్పగిస్తూ రాష్ట్ర కో ఆపరేటివ్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు .ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలోనే కొన్ని సంఘాలువదవి ఖాళీల నేపథ్యంలో, సహకార సంఘాల పరిపాలన వ్యవహారాలను ప్రత్యేక అధికారులతోనే కొనసాగించాలని ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ క్రమంలో డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ ఆఫీసర్లకు విశేషాధికారాలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది .దీంతో ఇకపై సంఘాల నిర్ణయాలు, లావాదేవీలు, పరిపాలన మొత్తాన్ని వీరే పర్యవేక్షించనున్నారు. ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లాలో చందుపట్ల ,జూలూరు ,వలిగొండ, చౌటుప్పల్ సహకార సంఘాలకు పర్సన్ ఇంచార్జి కమిటీల పొడగింపులో చోటు దక్కలేదని జిల్లా సహకార శాఖ అధికారి ఎన్. శ్రీధర్ తెలిపారు. రాష్ట్ర కోఆపరేటివ్ కమిషన్ నుంచి ఆదేశాలు వస్తే వాటి పొడిగింపు పై ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని డిసివో తెలిపారు.రాజకీయ వర్గాల్లో దుమారం…ఈ పరిణామం రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. పర్సన్ ఇంచార్జిల పదవీ పొడిగింపు జరుగుతుందా? లేక ఊడిపోతుందా? అన్న ఉత్కంఠత తెర దించుతూ రాష్ట్రసహకార అధికారులు ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 27 సహకార సంఘాలకు పర్సన్ ఇంచార్జి కమిటీ పదవు ల పొడిగింపులో రాష్ట్ర సహకార శాఖ కమిషనర్ ఝలక్ ఇవ్వారు.ఆరోపణలే కొంప ముంచాయి.. నిధుల దుర్వినియోగం ఆరోపణలే కొన్ని సహకార సంఘాల పాలకవర్గం పదవి పొడగింపు లేకుండా కొంపలు ముంచాయి. మరోవైపు, కొన్ని సహకార సంఘాల్లో ఆర్థిక అక్రమాలు, అవినీతి, నిధుల దుర్వినియోగం ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో, ఈ నిర్ణయం అక్రమార్కుల మెడలకు ఉచ్చు బిగిసిందన్న చర్చ కూడా జోరుగా సాగుతోంది.

# అరులైన వారందరికీ రేషన్ కార్డులను అందజేస్తాం

జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జి .వీరారెడ్డి



**భువనగిరి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** అరులైన ప్రతి ఒక్కరికి జిల్లాలో రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసు కుంటామని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో రేషన్ కార్డుల జారీ ప్రకియ నిరంతరం జరుగు తుందని, రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకునే ప్రతి ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులై ఉంటే రేషన్ కార్డులను అందజేస్తామన్నారు. మీ సేవ కేంద్రాల ద్వారా రేషన్ కార్డుల కోసం చేసుకున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు విచారణ చేసి నివేదికలు పంపించాలని, ఇందులో ఎటువంటి అలసత్వం ప్రదర్శించిన బాధ్యులపై చర్యలు తప్పవన్నారు.జిల్లాలో ఇప్పటి వరకు వచ్చిన ప్రజాపాలన లో 96,792.దరఖాస్తులు రాగ వాటిని రెవిన్యూ సిబ్బంది విచారణ చేసి ప్రజాపాలన సాఫ్ట్వేర్ అప్లికేషన్ నందు అప్డేట్ చేసారన్నారు. మీసేవ ద్వారా కొత్త రేషన్ కార్డుల కోసం 33,688 దరఖాస్తులు రాగా వాటిలో 29,769 దరఖాస్తులను విచారణ చేయగా అందులో 27,586 దరఖాస్తులు అర్హత కలిగి ఉన్నట్లు గుర్తించారు. అందులో మిగిలిన దరఖాస్తుల్లో 2,263 అనర్హులుగా గుర్తించడం జరిగిందని, మిగిలిన 3,839 దరఖాస్తులు విచారణ దశలో ఉన్నాయని తెలిపారు. కుటుంబ సభ్యులు చేర్పుకొనుటకు జిల్లాలో 46,748 దరఖాస్తులు రాగా వాటిలో 45,700 దరఖాస్తులను విచారణ చేయగా అందులో 42,950 దరఖాస్తులను అర్హులుగా గుర్తించడం జరిగిందన్నారు. మిగిలిన దరఖాస్తుల్లో 2750 అనర్హులు గా గుర్తించారు . మిగిలిన 1048 దరఖాస్తులు విచారణ దశలో ఉన్నట్లు రెవిన్యూ అదనపు కలెక్టర్ తెలిపారు . జిల్లాలో మొత్తం 1,77,228 దరఖాస్తులు రాగా వాటిలో 1,72,261 దరఖాస్తులను విచారణ పూర్తి చేయడం జరిగిందన్నారు.మిగిలిన 4,967 దరఖాస్తులు విచారణ దశలో ఉన్నట్లు ఆయన తెలిపారు.జిల్లాలో నూత్నగా 1,53,205 రేషన్ కార్డులను (కొత్తకార్డులు ,సభ్యుల చేరికల ను కలుపుకొని) మంజూరు చేసా మన్నారు. రెవెన్యూ సిబ్బంది నిరంతరం కష్టపడుతూ ప్రతి అర్జీని విచారణ చేస్తూ ప్రజలకు సేవచేస్తున్నారని, జిల్లాలో ఎక్కడైనా రెవిన్యూ సిబ్బంది ప్రజలను ఇబ్బంది పెడితే సహించే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. రెవెన్యూ సిబ్బంది ప్రతినిత్యం వివిధరకాల అర్జీలపై నిరంతరం విచారణలు చేస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు.

# జిల్లాను ఉత్తమ స్థానంలో నిలపాలి

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**భువనగిరి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** విద్యార్థిని, విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఉపాధ్యాయుల దినోత్సవం ,దివంగత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని జరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగా భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల, విద్యారంగా నికి సంక్షేమానికి పెద్ద పీట వేసి అనేక కార్యక్రమాలు చేపడుతున్నదన్నారు.సమాజంలో పవిత్రమైన స్థానం ఉపాధ్యాయులదేనని ఆయన కొనియాడారు. జిల్లా కలెక్టర్ ఎం.హనుమంత రావు మాట్లాడుతూ దినోత్సవ సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్ది సమాజానికి అందించే బాధ్యత గురువులపై ఉందని, అలాంటి గురువులు సమాజంలో గొప్పవారని అన్నారు. ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసి,జిల్లాను ఉత్తమ స్థానంలో నిలబెట్టాలని అన్నారు. టీచర్లు చాలా అద్భుతంగా పాఠాలు విద్యార్థు లకు బోధిస్తున్నారన్నారు పదవ తరగతి ఫలితాలలో రాష్ట్రంలో 7వ స్థానం సాధించడంలో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల కృషిని అభినందనీయమన్నారు.ఈ సంవత్సరం మొదటి మూడు స్థానాల లోపు ఉండేలా ప్రయత్నం చేయాలని కోరారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్ రావు మాట్లాడుతూ సమాజంలో పవిత్రమైన స్థానం ఉపాధ్యాయులదని ఆయన కొనియాడారు. ఈరోజు ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానం పొందుతున్న వారి బాధ్యత మరింత పెరిగిందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అన్నారు.జిల్లాలో ఉన్న ఉపాధ్యాయులు క్రమశిక్షణతో, అంకిత భావంతో పనిచేసి విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. అనంతరం 50 మంది ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులను పురస్కారాలు,మెమెంటో శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీ జె ఏ సీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి,జిల్లా విద్యాధికారి సత్య నారాయణ, విద్యా శాఖ ఏ.డి ఎన్.ప్రశాంత్ రెడ్డి, సెక్టోరియల్ అధికారులు, మండల విద్యాధికారులు, ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆలేరు నియోజకవర్గాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దుతా

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**గుండాల సెప్టెంబర్ 5 ప్రభాతవార్త** సాగు ,తాగునీటి వనరు రప్పించి ఆలేరు నియోజకవర్గాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం ఆయన నవాబుపేట రిజర్వాయర్ నుంచి గుండాల మండలానికి సాగునీటి జలాలు విడుదల చేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. గతంలో ఎటువంటి సాగునీటి వనరులు లేక గుండాల మండలం ఎడారిగా మారిందని, అయితే ఇప్పుడు రిజర్వాయర్ నీటిని వదిలి వ్యవసాయానికి ఊపిరి పోసే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంత రైతులు పంటలతో లాభపడేలా అన్ని రంగాల్లో సమగ్రాభివృద్ధి సాధిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అంతకుముందు జలాశయంలో గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి గుండాల మండలానికి జలాశయాలను వదిలేందుకు గేట్లు తిప్పి వదిలారు .ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ,పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ధ్యావ కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరసరపు యాదగిరి గౌడ్, మోత్కూరు మార్కెట్ కమిటీ చైర్మన్ నూనేముంతల విమల వెంకటేశ్వర్లు మాజీ ఎంపిపి నూనమతుల వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏలూరు రామ్ రెడ్డి, పీఏసీ ఎస్ పర్సన్ ఇన్ఛార్జి చైర్మన్ లింగాల బిక్షం, నాయకులు ఇమ్మడి దశరథ, ధార సైదులు తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ నిమజ్జనోత్సవ ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి..

చౌటుప్పల్ ఏసిపి పొట్లోల్ల మధుసూదన్ రెడ్డి.



**వలిగొండ సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** గణేష్ నిమజ్జనోత్సవ కార్యక్రమాలను అన్ని శాఖల అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని చౌటుప్పల్ ఏసిపి పొట్లోల్ల మధుసూదన్ రెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం వలిగొండ మండల కేంద్రంలోని స్థానిక చెరువు వద్ద ఏర్పాటుచేసిన గణేష్ నిమజ్జనోత్సవ ఘాట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ రాత్రి వేళల్లో నిమజ్జనోత్సవం నిర్వహించే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా విద్యుత్ దీపాలను పర్యవేక్షించాలని, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్య క్రమంలో ఎస్ ఐ యుగేందర్ గౌడ్, కార్యదర్శి నాగరాజు, బిల్ కలెక్టర్ బాబు,రెవెన్యూ, పోలీస్, పంచాయతీ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.